


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 17 ఫిబ్రవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 332 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

### కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న

## పట్నం దంపతులు

- దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ గూటికి అల్లుడు అర్జున్ మామ చంద్రశేఖర్
- మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ లు చేరిక

➢ మిగతా 2వ పేజిలో..



### మేడారంలో ఏఐ.. నిఘా నేత్రం మరింత

# పటిష్టం

- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగం
- కోటిన్నర మంది భక్తులు వస్తారని అంచనా
- డ్రోన్లతో నిఘా.. కమాండ్ కంట్రోల్ నుంచే ఆపరేషన్
- గద్దెల చుట్టూ క్రౌడ్ కంట్రోల్ టీవీలు
- నెంబర్ ప్లేట్ గుర్తింపునకు ఆటోమేటిక్ రికగ్నేషన్
- గగనతల పర్యవేక్షణకూ డ్రోన్ల వినియోగం
- జాతరలోని అన్ని సెంటర్లలో భారీ టీవీ స్క్రీన్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి16 : (అక్షరం న్యూస్)**
చేతిలో స్మార్ట్ఫోన్.. చెవుల్లో ఇయర్స్ ఫోన్స్.. రిస్ట్ కి స్మార్ట్ వాచ్.. ఎవరిని చూసినా ఇవి కామన్ అయి పోయాయి. ప్రస్తుతం ప్రతి విషయంలోనూ మనిషి మనుగడ ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ తో ముడిపడి పోయింది. టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కుతున్న తరుణంలో అన్నింటా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కీలకం అయ్యింది. ఇలాంటి తరుణంలో టైగర్స్ జోన్.. అభయారణ్యంలో జరిగే మహా జారతకు పోలీసు శాఖ సర్వం సన్నద్ధమయ్యింది. ఒకప్పటిలా కాకుండా ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ని వినియోగించుకుంటోంది. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా.. నిరంతరం అలర్ట్ చేసేలా చర్యలు తీసుకుంది. అందులో భాగంగా సీసీ కెమెరాలు, ఇన్ఫ్రారెడ్, ఆటోమేటిక్ రికగ్నేషన్ కెమెరాలు.. క్రౌడ్ కంట్రోల్ టీవీలు, డ్రోన్లను రంగంలోకి దింపింది. దీంతో జాతరకు వచ్చే వారికి రూట్ ఈజీ కావడం తోపాటు.. దర్శనంలో ఇబ్బందులు ఎదురుకావని అధికారులు చెబుతున్నారు.

2

## బిఆర్ఎస్ దెబ్బకు ప్రజాభవన్‌కు సిఎం

ఎమ్మెల్యే హరీష్ రావు వెల్లడి



**హైదరాబాద్, ఫిబ్రవరి16 : (అక్షరం న్యూస్)**
బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ఎప్పుడు ప్రజల పక్షాన్నే పోరాడు తుందని మరోసారి రుజువైందని మంత్రి హరీస్ రావు అన్నారు. అందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఉన్న ఫలంగా ప్రజా

➢ మిగతా 2వ పేజిలో..

## ముగ్గురు వైసీపీ అభ్యర్థుల ఎన్నిక లాంఛనమే..!

రాజ్యసభ ఎన్నికల నామినేషన్లు ఆమోదం




**అమరావతి, ఫిబ్రవరి16 : (అక్షరం న్యూస్)**
ఏపీలో రాజ్యసభ ఎన్నిక లాంఛనం కానుంది. ఖాళీ అయిన మూడు స్థానాలకు వైసీపీ తరుపున మూడు నామినేషన్లు మాత్రమే దాఖలయ్యాయి. దీంతో వారిని ఎన్నికల సంఘం అమోదంతో రాజ్యసభ సభ్యులుగా అమోదించనున్నారు. ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా

➢ మిగతా 2వ పేజిలో..

### మీరు చొక్కాలు మడతపెడితే.. మేం కుర్చీ మడతపెట్టి

# సీటు లేకుండా చేస్తాం

- నెల్లిమర్ల శంఖారావం సభలో నారా లోకేశ్

**హైదరాబాద్, ఫిబ్రవరి16 : (అక్షరం న్యూస్)**
పసుపు సైన్యం, జనసైనికుల జోలికి వైకాపా నేతలు వస్తే ఊరుకునేది లేదని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విజయనగరం జిల్లా నెల్లిమర్లలో నిర్వహించిన 'శంఖారావం' సభలో ఆయన మాట్లాడారు. మీరు చొక్కాలు మడతపెడితే.. మేం మీ కుర్చీ మడత పెట్టి సీటు లేకుండా చేస్తామని సీఎం జగన్ ను

➢ మిగతా 2వ పేజిలో..



### తెలంగాణలో 25 మంది

## డిప్యూటీ కలెక్టర్లు బదిలీ




### కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి

## సూట్కేసులు మోస్తున్నరు




### కులగణనకు అసెంబ్లీ ఓకే..

## అసెంబ్లీలో ఏకగ్రీవ ఆమోదం

- చర్చలో పాల్గొన్న సీఎం, డిప్యూటీ సీఎం
- ప్రతిపక్షాల డౌట్లకు మంత్రుల క్లారిటీ
- కులగణన పూర్తయ్యాక బీసీ సబ్ ప్లాన్
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి



**హైదరాబాద్, ఫిబ్రవరి 16(అక్షరం న్యూస్)**
రాష్ట్రంలో కులగణనకు అసెంబ్లీ ఓకే చెప్పింది. శుక్రవారం బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానానికి సభ్యులంతా మద్దతు తెలిపారు. ఇదే అంశంపై జరిగిన చర్చలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష పార్టీల సభ్యులు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేశారు. ప్రతిపక్షాల సూచనలు, సలహాలు తీసుకొని ముందుకు సాగుతామని, ఆ విషయంలో శషభిషలకు వెళ్లబోమని చెప్పారు. నిపుణుల సలహాలు కూడా తీసుకుంటామని, బీసీ సబ్ ప్లాన్ కూడా తీసుకు వస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. దీనిపై త్వరలోనే విధివిధానాలను ప్రకటిస్తామని అన్నారు.

➢ మిగతా 2వ పేజిలో..

# దళిత బంధు పథకాన్ని కొనసాగిస్తాం

- ఎస్సీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది
- అభయహస్తం కింద రూ.1,000 కోట్ల బడ్జెట్ కేటాయింపు
- త్వరలోనే విధివిధానాలు రూపకల్పన
- దళిత బంధుపై అసెంబ్లీలో భట్టి కీలక ప్రకటన

**హైదరాబాద్, ఫిబ్రవరి16 (అక్షరం న్యూస్)**
ఎస్సీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, దళిత బంధు పథకాన్ని కొనసాగిస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అభయహస్తం కింద రూ.1,000 కోట్ల బడ్జెట్ కేటాయింపులు జరిగాయని, విధివిధానాలు రూపొందించిన తర్వాతే పథకాన్ని ముందుకు తీసుకువెళతామని చెప్పారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌పై ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు అసెంబ్లీలో భట్టి సమాధానమిస్తూ.. ప్రభుత్వం ఎస్సీల సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చినందున ఈ బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయించిందన్నారు. కేటాయింపులు చేసినా గత ప్రభుత్వం రూ.17 వేల కోట్ల నిధులు విడుదల చేయడంలో విఫలమైందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇందిరమ్మ గృహాలు, బడ్జెట్ కేటాయింపులపై భట్టి మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఎస్సీలకు 18 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో ప్రభుత్వం తగిన సమయంలో

➢ మిగతా 2వ పేజిలో..

## మీరు చొక్కాలు మడతపెడితే..
# మేం కుర్చీ మడతపెట్టి సీటు లేకుండా చేస్తాం

**మొదటి పేజీ తరువాయి..** ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఎలా చేస్తామో చూపిస్తామంటూ ఓ కుర్చీని మడతపెట్టి చూపించారు. ఈ సమయంలో తెదేపా, జనసేన కార్యకర్తల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. "రాజధాని ఫైల్స్ సినిమా, రైతులంటే జగన్ కు భయమేస్తోంది. ఆ సినిమా ప్రదర్శిస్తున్న థియేటర్ల వద్దకు పోలీసులను పంపారు. మూడు రాజధానులన్నారు.. ఉత్తరాంధ్రలో ఒక్క ఇటుకైనా వేశారా..? మూడు ముక్కలాట ఆడుతున్న వైకాపాకు ప్రజలే బుద్ధి చెబుతారు. మద్యపాన నిషేధం చేశాకే ఓటు అడుగుతానన్న జగన్.. ఇప్పుడేం చెబుతారు..? ఆ దుకాణాల వద్ద చర్చ పెట్టుకుందాం.. అక్కడికి వచ్చేందుకు సిద్ధమా..? ప్రభుత్వమే అధికారులను నియమించి టార్గెట్ పెడుతోంది. ఐదేళ్లుగా విద్యుత్, ఆర్టీసీ ఛార్జీలు పెంచుకుంటూ వెళ్తున్నారు. ఈ ప్రభుత్వం సాక్షి క్యాలెండర్ తప్ప.. జాబ్ క్యాలెండర్ ఇచ్చిందా..? యువత నిలదీస్తారని పరదాలు కట్టుకుని సీఎం తిరుగుతున్నారు. జగన్ అద్భుతమైన స్కామ్ స్టార్. ఎన్నికల ముందు ఇళ్లు కాదు.. ఏకంగా పట్టణాలు కడతామన్నారు. అధికారంలోకి వచ్చాక దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు" అని లోకేశ్ విమర్శించారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న
# పట్నం దంపతులు



**హైదరాబాద్, ఫిబ్రవరి16 : (అక్షరం న్యూస్)**
హైదరాబాద్ టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ మామ, బీఆర్ఎస్ నేత కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో ఆయన హస్తం కండువాను కప్పుకున్నారు. శుక్రవారం ఆయనతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి దీపాదాస్ మున్షీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే వికారాబాద్ జెడ్పీ చైర్ పర్సన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డి తన భర్త మహేందర్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సునీతా మహేందర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కూడా హస్తం గూటికి చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పలువురు నాయకులు ఈ పార్టీలో చేరుతున్నారు. కాగా, పటాన్చెరు నియోజక వర్గం నాయకుడు నీలం మధు బీఎస్పీకి రాజీనామా చేసి గురువారం కాంగ్రెస్లో చేరారు.

# తెలంగాణలో 25 మంది డిప్యూటీ కలెక్టర్లు బదిలీ

**హైదరాబాద్, ఫిబ్రవరి16 : (అక్షరం న్యూస్)**
వచ్చే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో 25 మంది డిప్యూటీ కలెక్టర్లు బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.
వనపర్తి అదనపు కలెక్టర్ గా ఎం. నగేష్
వరంగల్ అదనపు కలెక్టర్ గా గట్టు సంధ్యారాణి
వరంగల్ డీఆర్వోగా కనుగుల శ్రీనివాస్
నల్గొండ డీఆర్వోగా డి.రాజ్యలక్ష్మి
సంగారెడ్డి డీఆర్వోగా డి. పద్మజా రాణి
భద్రాద్రి రామాలయ ఈవోగా ఎల్.రమాదేవి కొనసాగింపు
కీసర ఆర్డీవోగా కె. వెంకట ఉపేందర్రెడ్డి
రాజేంద్రనగర్ ఆర్డీవోగా కొప్పుల వెంకట్రెడ్డి
జహీరాబాద్ ఆర్డీవోగా ఎస్.రాజు
హుజూరాబాద్ ఆర్డీవోగా బి.శకుంతల
హైదరాబాద్ ఆర్డీవోగా కె.మహిపాల్
సికింద్రాబాద్ ఆర్డీవోగా ఆర్.దశరథ్ సింగ్

# బిఆర్ఎస్ దెబ్బకు ప్రజాభవన్‌కు సిఎం

**మొదటి పేజీ తరువాయి..** భవన్‌కు పరుగులు పెట్టడమే తాజా నిదర్శనం అన్నారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ దెబ్బకు సీఎం రేవంత్‌రెడ్డి నేడు ప్రజాభవన్ కు వెళ్లాల్సి వచ్చిందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శుక్రవారం ఆయన మీడియాతో కొద్దిసేపు చిట్‌చాట్‌చేశారు. ప్రతి రోజు ప్రజాభవన్‌కు వెళ్తానని ప్రగల్భాలు పలికిన సీఎం అధికారంలోకి వచ్చాక తొలిరోజు మాత్రమే వెళ్లారన్నారు. ఇదే విషయంపై బీఆర్ఎస్ ఆధారాలతో నిలదీశామన్నారు.య దీంతో ఈ రోజు హడావుడిగా కేవలం అరగంట ముందు సమాచారం ఇచ్చి వెళ్తున్నారన్నారు. ఇదే విషయం నిన్ననే ప్రజలకు సమాచారమిస్తే చాలా మంది తమ బాధలు చెప్పుకునేందుకు వచ్చేవారని హరీశ్ రావు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష పార్టీ పాత్రను హుందాగా పోషిస్తుందన్నారు. ప్రజా సమస్యలపై గళమెత్తుతూ పేదల పక్షాన నిలుస్తామన్నారు.

# మేడారంలో ఏఐ.. నిఘా నేత్రం మరింత పటిష్టం

### డ్రోన్ కెమెరాలు..
గగనతలం నుంచి జాతర పరిస్థితులను అంచనా వేసేందుకు డ్రోన్ కెమెరాలను వినియోగించనున్నారు. ఇప్పటికే 5 డ్రోన్లను అందుబాటులోకి తెచ్చారు. వాటిని ప్రత్యేక సిబ్బందితో జాతరలో ఎగురవేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు.

### ప్రత్యేక గైడ్ యాప్..
మేడారం జాతర గైడ్ యాప్ను కూడా అందు బాటులోకి తెచ్చారు. జాతరకు సంబంధించిన వివరాలు పార్కింగ్ స్థలాలు, మరుగుదొడ్లు, తాగునీరు, వైద్య శిబిరాలు, స్నాన ఘట్టాలు, ఆర్టీసీ బస్టాండు, వసతుల వంటివి ఎక్కడెక్కడ ఉన్నాయనే అంశాలు ఇందులో పొందుపరి చారు. మేడారం ఎలా చేరుకోవాలి?రూట్వివ రాలు, హెల్ప్ లైన్, ట్రాఫిక్, తదితర సమాచారం కూడా ఉండనుంది. త్వరలోనే ఈ యాప్ను విడుదల చేయనున్నట్టు తెలుస్తోంది. అందుబాటులో వచ్చిన నూతన టెక్నాలజీని జాతర విజయవంతానికి ఉపయోగించుకునేందుకు పోలీసు శాఖ రెడీ అయ్యింది.
వనదేవతలను దర్శించుకునేందుకు వచ్చేవారికి సకల సౌకర్యాలు కల్పిస్తు న్నారు. జాతర ఏర్పాట్లు, అభివృద్ధి పనులు చేపట్టారు. ఇందుకోసం అధికార యంత్రాంగం తీవ్రంగా శ్రమించింది. జాతరలో సాంకేతిక పరి జ్ఞానాన్ని వినియోగించి మెరుగైన సేవలందించేందుకు పోలీసు శాఖ చర్యలు తీసుకుంది. ఈసారి మేడారంలో కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)ను వినియోగించనున్నారు. సమయం వృథా కాకుండా, ఉత్తమ సేవలు అందించేందుకు పోలీసు శాఖ సాంకేతికను వినియోగించుకుంటోంది.

### ఎస్ఈడీ తెరలపై ప్రత్యక్ష ప్రసారం..
మేడారం జాతర వివరాలను ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు పోలీసు శాఖ సన్నాహాలు చేసింది. భారీ ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేసి జాతర విశేషా లను ప్రసారం చేయనుంది. జాతర సమయంలో విపరీతమైన రద్దీతో చిన్న పిల్లలు, వృద్ధులు తప్పిపోతుంటారు. అలా తప్పిపోయిన వారి ఫొటోలను ఈ టీవీ తెరలపై కనిపించేలా ప్రసారం చేయనున్నారు.

### రద్దీ నియంత్రణ..
రద్దీ నియంత్రణకు కృత్రిమ మేధను ఉపయోగించనున్నారు. ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఈ ప్రత్యేకమైన సాఫ్ట్ వేర్ను కెమెరా ల్లో ఇన్స్టాలేషన్ చేశారు. వాటిని కంట్రోల్రూమ్కు అనుసంధానం చేశారు. చదరపు మీటరులో నలు గురు కంటే ఎక్కువగా ఉంటే కంట్రోల్‌రూమ్కు సమాచారం అందుతుంది. వెంటనే కంట్రోల్ రూమ్ నుంచి సిబ్బందిని అప్రమత్తం చేసి అక్కడ రద్దీ నియంత్రణకు చర్యలు తీసుకుంటారు. అలాగే క్రౌడ్ కౌంటింగ్ కెమెరాలు అమర్చి ఎంతమంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారో తెలుసుకునే అవకాశం ఉంటుంది. జాతరకు వచ్చే వాహనాల సంఖ్యను తెలుసుకునేందుకు ప్రత్యేకంగా ఆటోమేటిక్ నంబర్ ప్లేట్



రికగ్నిజేషన్ (ఏఎన్పీఆర్) కెమెరాలను ఏర్పాటు చేశారు. పార్కింగ్ ప్రదేశాల్లో వీటిని అమర్చినట్టు తెలుస్తోంది.

### మూడో కన్నుతో నిఘా..
పోలీసు శాఖ ఆధ్వర్యంలో ములుగు పట్టణ శివారు గట్టమ్మ ఆలయం నుంచి పస్రా మీదుగా మేడారం వరకు.. జాతర పరిసరాలు, ప్రధాన కూడళ్లు, గద్దెల ప్రాంగణం, రద్దీ ప్రదేశాలు, పార్కింగ్ స్థలాల్లో మొత్తం 500 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. 24 గంటలు వీటిద్వారా పర్యవే క్షించేందుకు మేడారంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశారు. జాతర పరిసరాల్లో ఎక్కడ ఏం జరుగుతుందో తెలుసుకోవచ్చు. ట్రాఫిక్, దొంగతనాలు, ఘర్షణలు, ప్రమాదాలు ఏం జరిగినా వెంటనే తక్షణ చర్యలు చేపట్టవచ్చు.

# కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి సూట్కేసులు మోస్తున్నరు

**హైదరాబాద్, ఫిబ్రవరి16 : (అక్షరం న్యూస్)**
కాంగ్రెస్, బీఆర్ఎస్ నాణానికి బొమ్మ బొరుసు లాంటివని, ఈ రెండు పార్టీలు మజ్లిస్ అడుగుజాడల్లో పని చేస్తున్నాయని కేంద్రమంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ హయాంలో స్కాంలు జరిగాయని, కుంభకోణాల పార్టీలు కుమ్మక్కు అయ్యాయని ఆరోపించారు. నాంపల్లిలోని పార్టీ స్టేట్ ఆఫీసులో ఆయన మాట్లాడుతూ.. 'తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఢిల్లీకి సూట్కేసులు మోస్తున్నరు. రాహుల్ గాంధీ ఆదేశాలతో కాంట్రాక్టర్లను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నరు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు. బీఆర్ఎస్, కేసీఆర్ అక్రమాలపై రాష్ట్ర సర్కారు చర్యలేవి. తెలంగాణలో పరిస్థితి పెనంపై నుంచి పొయ్యిలో పడినట్లు అయ్యింది. పీవీ కాంగ్రెస్ కు చెందిన వ్యక్తి అయినప్పటికీ బీజేపీ భారతరత్న ప్రకటించింది. భద్రాచలం ఆలయం కోసం ప్రధాని మోదీ రూ.50 కోట్లు నిధులు కేటాయించారు. ఆయన కృషితోనే రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు దక్కింది. బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్నారు. దేశం కోసం బీజేపీలో చేరండి' అని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.



# దళిత బంధు పథకాన్ని కొనసాగిస్తాం

**మొదటి పేజీ తరువాయి..** నిర్ణయం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రతిపక్ష నేతల సూచనలను స్వాగతించిన డిప్యూటీ సీఎం, యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుందని , ఈ క్రమంలోనే టీఎస్‌పీఎస్సీ ప్యానెల్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. కమిషన్‌కు అవసరమైన సిబ్బందిని నియమించిన తర్వాత నోటిఫికేషన్‌లు జారీ చేస్తామని చెప్పారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం రూ.7,11,911 కోట్ల బడ్జెట్‌యేతర అప్పులు చేసిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌పై ప్రతిపక్షాలకు ఇచ్చిన సమాధానంలో, మొత్తం ఆరు హామీలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. %ఖీ=దీవీ% పరిమితుల ప్రకారం రుణం తీసుకోవాలన్నారు. అలాగే గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చాలని చెప్పారు. రైతు భరోసాకు రూ.15,075 కోట్లు, ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకానికి రూ.7,740 కోట్లు, గృహజ్యోతికి రూ.2,418 కోట్లు, మహాలక్ష్మి గ్యాస్‌కు రూ.723 కోట్లు సహా ఆరు హామీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.53,196 కోట్లు కేటాయించిందని భట్టి తెలిపారు.

# ముగ్గురు వైసీపీ అభ్యర్థుల ఎన్నిక లాంఛనమే..!

**మొదటి పేజీ తరువాయి..** ఉండడంతో వాటిని ఆమోదించినట్టు రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి యం.విజయరాజు వెల్లడించారు. ఈమేరకు శుక్రవారం అసెంబ్లీ భవనంలో రాజ్యసభ ఎంపీ అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన కార్యక్రమం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా, ఆయా అభ్యర్థుల తరుపున హాజరైన ప్రతినిధుల సమక్షంలో జరిగింది. వైసీపీ తరపున రాజ్యసభ ఎంపీ అభ్యర్థులుగా గొల్ల బాబూరావు, వైవీ సుబ్బారెడ్డి, మేడా రఘునాథరెడ్డిలు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్లు పరిశీలించగా ముగ్గురు అభ్యర్థు వారి నామినేషన్లతో అవసరమైన పలు డాక్యుమెంట్లన్నీ పూర్తి స్థాయిలో సక్రమంగా సమర్పించడంతో ఆ ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లను ఆమోదించినట్టు రిటర్నింగ్ అధికారి విజయరాజు వెల్లడించారు. కాగా స్వతంత్ర అభ్యర్థిగా శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన పెమ్మసాని ప్రభాకర్ నాయుడు నామినేషన్ దాఖలు చేయగా, ఆయనకు కనీసం 10 మంది ఎమ్మెల్యేల మద్దతు కూడిన పత్రాన్ని సమర్పించకపోవడంతో నామినేషన్ల పరిశీలనలో ఆతని నామినేషన్‌ను తిరస్కరించినట్టు ఆర్‌వో విజయరాజు స్పష్టం చేశారు. రాజ్య సభ ఎన్నికల్లో నామినేషన్ల ఉప సంహరణకు ఫిబ్రవరి 20వ తేదీ వరకూ గడువు ఉన్నందున అదే రోజున ఏకగ్రీవంగా ఎన్నికైన రాజ్యసభ అభ్యర్థుల జాబితాను ప్రకటించడం జరుగుతుందని రిటర్నింగ్ అధికారి విజయరాజు తెలిపారు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా సమక్షంలో స్క్రూటినీ ప్రక్రియ నిర్వహించారు. నామినేషన్లు స్క్రూటినీ ప్రక్రియ ముగియడంతో వైసీపీ గెలుపు లాంఛనమే అని భావించాలి. ఇప్పటికే అభ్యర్థుల ఎంపిక విషయంలో పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. అయితే అనూహ్యంగా టీడీపీ బరిలో ఉంటుందని భావించినా చివరి నిమిషంలో వెనకడుగు వేసింది. దీంతో వైసీపీ గెలుపు ఇక నల్లేరుపై నడక అయ్యింది. ఇక తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం తర్వాత తొలిసారి రాజ్యసభలో ప్రాతినిథ్యం కోల్పోయింది. రాజ్యసభ ఎన్నికల్లో పోటీకి చంద్రబాబు విముఖత చూపడంతో ఆ పార్టీ తరఫున ఎవరు నామినేషన్ దాఖలు చేయలేదు. మరోవైపు ప్రస్తుతం అసెంబ్లీలో ఉన్న బలంతో టీడీపీ గెలిచే పరిస్థితి లేదు. టీడీపీకి ప్రస్తుతం ఉన్న ఒకే ఒక్క సభ్యుడు కనకమేడల పదవీ కాలం ముగిసింది. టీడీపీ తరఫున 23మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఆ తర్వాత నలుగురు పార్టీ ఫిరాయించారు. వైసీపీ నుంచి మరో నలుగురు టీడీపీలో చేరారు. గంటా శ్రీనివాసరావు రాజీనామా చేయడంతో టీడీపీ బలం 18కు పరిమితమైంది. పార్టీ మారిన నలుగురిపై అనర్హత వేటు పడే అవకాశముంది. మరోవైపు వైసీపీ అసమ్మతి ఎమ్మెల్యేల మద్దతు కూడా లభించే అవకాశం లేకపోవడంతో తెలుగుదేశం పార్టీ రాజ్యసభ పోటీ నుంచి తప్పుకున్నట్టు తెలుస్తోంది. దాదాపు నాలుగు దశాబ్దాల్లో రాజ్యసభలో టీడీపీకి ప్రాతినిథ్యం కోల్పోవడం విశేషం.

# బిఆర్ఎస్ ఎన్డీఏలో చేరడం అబద్ధం

- రాజకీయం కోసం కెసిఆర్ దుష్ప్రచారం
- బిఆర్ఎస్ 8మంది ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారు
- బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, ఫిబ్రవరి16 : (అక్షరం న్యూస్)**
8 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, 5మంది బీఆర్ఎస్ ఎంపీలు బీజేపీతో టచ్‌లో ఉన్నారని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ ఎన్డీఏలో చేరుతోందని ఢిల్లీ నుంచి జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. ఎట్టి పరిస్థితుల్లో బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని.. ఇదంతా కేసీఆర్ ఆడుతున్న నాటకమని ఆయన అన్నారు. సాక్షాత్తు ప్రధాని మోడీనే వారి అవినీతిపై మాట్లాడారని బండి సంజయ్ పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడే కేసీఆర్‌ను ఎన్డీఏలో చేరుతామనీ అడిగితేనే చేర్చుకోలేదన్నారు. తెలంగాణలో మేము 17కి 17సీట్లు గెలుస్తామని.. దేశవ్యాప్తంగా 400 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఒక్కటి కూడా గెలిచే అవకాశం లేదన్నారు. బీఆర్ఎస్‌కు ఎంపీ అభ్యర్థులు లేరని, ఉన్న వాళ్లు పక్క చూపులు చూస్తున్నారన్నారు. ఎంపీకి పోటీ చేయమని అభ్యర్థులను కేసీఆర్ బతిమలాడుతున్నారన్నారు. కేసీఆర్ అవినీతిని వ్యతిరేకించి ఎవరు హరీష్ రావుతో సహా బీజేపీలోకి వస్తామని అంటే ఆహ్వానిస్తామన్నారు. బీఆర్ఎస్ కాంగ్రెస్‌కు అవగాహన ఒప్పందం ఉందన్నారు. అందుకే బీఆర్ఎస్ ఇన్ని స్కాంలు బయటపడుతున్న చర్యలు కాంగ్రెస్ చర్యలు తీసుకోవట్లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి ఉంటే కేటీఆర్, కేసీఆర్ ఇప్పటికే జైలులో ఉండేవాళ్లన్నారు. గ్రౌండ్ లెవెల్‌లో కాంగ్రెస్‌పై వ్యతిరేకత వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినందుకు ప్రజలు బాధపడుతున్నారన్నారు. కర్ణాటకలోనే కాదు.. తెలంగాణలో సైతం గ్యారంటీల పేరుతో మోసం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్‌కి ఎన్ని సీట్లు వస్తాయనేది ఆ పార్టీ నేతలే చెప్పాలన్నారు. కేఏ పాల్ కూడా 17సీట్లు గెలుస్తాం అనే ధీమాతో ఉన్నారన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాముడు మోడీ ఒక్కవైపు , రజాకార్లు, ఎంఐఎం, బీఆర్ఎస్ ఒక వైపు ఉన్నాయన్నారు. దేవుడిని రాముడిని నమ్మే వాళ్లు బీజేపీకి ఓటేస్తారన్నారు. బీఆర్ఎస్ అవినీతి అంతా కాగ్ రిపోర్ట్ ద్వారా బయట పడిందని బండి సంజయ్ చెప్పారు. కాళేశ్వరంపై సెంట్రల్ కమిటీ చాలా స్పష్టంగా నివేదిక ఇచ్చిందని తెలిపారు.

# నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో రధసప్తమి వేడుకలు

**సూర్యుడు లోకానికి వెలుగులు ప్రసాదించే దేవుడు మాత్రమే కాదు.... ఎందరికో మార్గదర్శి...**





భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 16 /అక్షరం న్యూస్ : శ్రీ నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో ఈరోజు కల్పవృక్ష నారసింహుని దివ్యసన్నిధిలో రథసప్తమి ని పురస్కరించుకొని విశేషపూజాది కార్యక్రమాలను సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్బంగా స్వామి మాట్లాడుతూ సూర్యుడు సర్వాంతర్యామి అని ప్రతి నిత్యం లోకంలో వెలుగులు నింపుతూ సృష్టి స్థితిలయలను నడిపించే దేవుడు సాక్షాత్తు శ్రీమన్నారాయణుడి అవతారమైన సూర్య భగవానుడని,యువతకి మంచి మార్గదర్శి సూర్యుడేనని ప్రతి ఒక్కరూ అలుపెరుగనిపోరాటం సూర్యుని ద్వారానే నేర్చుకోవాలని అన్నారు. ప్రతి నిత్యం లోకంలో వెలుగులు పంచే గొప్ప శక్తి గా యువత తయారు కావాలని, కష్టపడి అనుకున్నది సాధించడానికి ఆఖరి నిమిషం వరకు ప్రయత్నం చేస్తూనే ఉండాలని అప్పుడే విజయం మనకు అందుతుందని అన్నారు. జీవితం లో రామ చంద్రునికే కష్టాలు తప్పలేదని చిన్న చిన్న విషయాలకే మనం క్రుంగిపోకూడదని వచ్చిన భక్తులకు యువతకు తెలియజేసి సన్మార్గం లో నడిచి దేశం గర్వించే విధంగా తయారు కావాలని అన్నారు.ఎన్ని దీక్షలు చేసినా ఎన్ని నోములు నోచినా సత్ప్రవర్తన లేకపోతే ఇదంతా వ్యర్థమని అన్నారు. మనం చేసే ప్రతి పని భగవంతుడు చూస్తూనే ఉన్నాడని ఎటువంటి బేధాభిప్రాయాలు లేకుండా మనిషిని మనిషిగా చూస్తే తానే మాధవుడని, ఆదశావతారుడే మానవ రూపం లో అవతరించి ధర్మాన్ని ఆచరించి చూపాడని, ఒక్క సూర్యుడు లోకం అంతటికి వెలుగులు పంచితే మనమందరం మన ఇళ్లల్లో వెలుగులు నింపే సమిధలుగా తయారు కావాలని అప్పుడు ప్రతి ఇల్లు నందన వనమే నని అన్నారు. ఈ కార్యక్రమం లో సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి, పురోహితులు నవీన్ శర్మ,పవన్ శర్మ,శ్రీధర్ శర్మ,శ్రీవిహాన్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ ఇన్స్పైర్ పోటీకు త్రివేణి విద్యార్థులు ఎంపిక



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 16 /అక్షరం న్యూస్: త్రివేణి పాఠశాలలో పదో తరగతి చదువుతున్న పారెల్లి భవ్య శ్రీ మరియు ఏడో తరగతి చదువుతున్న ఎస్.నిఖిల్ సాయి రాష్ట్ర స్థాయి ఇన్స్పైర్ కు ఎన్నికయ్యారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు ఈ విధంగా ఈ విద్యా సంవత్సరంలో ఎన్నో జాతీయస్థాయి , రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి పోటీలకు ఎన్నికయి ప్రథమ స్థానం సంపాదించుకున్నారని అభినందించారు. అదేవిధంగా మిగిలిన విద్యార్థులు కూడా ఈ విద్యార్థులను స్ఫూర్తిదాయకంగా తీసుకొని పాఠశాలలో జరిగే పోటీలలోనే కాకుండా ఈ విధంగా జరిగే జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి ,జిల్లా స్థాయి పోటీలలో కూడా మంచి ప్రతిభను కనపరచాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. పదవతరగతి విద్యాభ్యసిస్తున్న భవ్య శ్రీ చదువుతోపాటు అన్ని పోటీ పరీక్షలలో ఉత్తమ ప్రతిభను ఘనపరుస్తుందని కొనియాడారు. భవిష్యత్తులో భవ్య శ్రీ మరెన్నో విజయాలు సాధించి పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏవో బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ విమలాదేవి, అకాడమిక్ ఇన్చార్జి నరేష్, క్యాంపస్ ఇంచార్జ్ సందీప్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా ఈ ఇన్స్పైర్ పోటీ గైడ్ టీచరుగా విద్యార్థులను ఈ స్థాయిలోకి తీసుకొచ్చిన సైన్స్ టీచర్ ఎస్ నాగలక్ష్మి అభినందించడం జరిగినది.

# భద్రాచలం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధ మహిళకు చిరు సహాయం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఫిబ్రవరి 16/ అక్షరం న్యూస్ : పట్టణంలోని రామాలయ ప్రాంతంలో చిరు వ్యాపారస్తురాలు వృద్ధ మహిళ అయినటువంటి బుర్ర వెంకటమ్మకు లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ కూర్చేటి శ్రీనివాసరావు లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ భీమవరపు వెంకట రెడ్డి చేతుల మీదగా గొడుగు అందించారు. ఈ ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ భద్రాచలం అధ్యక్షులు భీమవరపు వెంకటరెడ్డి మాట్లాడుతూ ఫుట్ పాత్ పై వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారస్తులు ఎండ వేడిమి నుండి కాపాడేందుకు లెన్స్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 20 మందికి గొడుగులు అందించడం జరిగిందని తెలియజేశారు. భవిష్యత్తులో లైన్స్ క్లబ్ సేవలు మరింతగా విస్తృత పరుస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో లయన్ ఉడతా రమేష్ లయన్ పంజా సునీల్ కాంత్ లయన్ సింగడాల రామకృష్ణ పాల్గొన్నారు.

## డివైడర్ నిర్మించారు కానీ...

# రోడ్డు వెడల్పును మరిచారు

- చొప్పదండిలో సెంట్రల్ లైటింగ్ పనులలో భాగంగా నిర్మించిన డివైడర్
- డివైడర్ కి రెండు దిక్కులా 50 ఫీట్ల దూరంలో డ్రైనేజీ నిర్మించారు
- కానీ పాత రోడ్డు కాకుండా కొత్త రోడ్డు వెడల్పు ని మాత్రం మరిచారు.
- ఇరుకుగా మారిన రోడ్డు, ముఖ్యం గా ద్విచక్ర వాహన దారులకు ప్రమాదం గా మారిన డివైడర్ రోడ్డు



చొప్పదండి/కరీంనగర్,ఫిబ్రవరి 16 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ , చొప్పదండి పట్టణంలో నిర్మిస్తున్న సెంట్రల్ లైటింగ్ పనులలో భాగంగా డివైడర్ లు నిర్మించారు . కానీ పాత రోడ్డుకు ఆదనంగా రోడ్డు వెడల్పు ని మాత్రం మర్చినారు. దాదాపు గత రెండు సంవచ్చరాల నుండి 33 కోట్ల రూపాయలతో చేపడుతున్న సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులు మూడు అడుగులు ముందుకు ఆరు అడుగులు వెనక్కు అన్న చందాన తయారు అయ్యింది. ఈ యొక్క సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనుల గూర్చి చెప్పుకున్నట్లు అయితే మొదల శంకుస్థాపన జరిగిన తర్వాత చాలా రోజుల వరకు నిర్మాణ పనులు మొదలు కాలేదు.తర్వాత నిర్మాణ పనులు మొదలు అయినప్పటికీ నత్తనడకన నిర్మాణ పనులు సాగినాయి .

చివరికి 2023 జూన్ నుంచి సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులు వేగవంతము అయినాయి . చొప్పదండి నుండి ఆర్నకొండ వెళ్ళే మార్గం లో డీ 86 కెనాల్ ధగ్గర నుండి అలాగే చొప్పదండి నుండి కరీంనగర్ వెళ్ళే మార్గంలో గుమ్లాపూర్ క్రాస్ రోడ్డు వరకు నిర్మాణ పనులు మొదలు అయినాయి . అప్పటి నుండి నిర్మాణ పనులు ఎంతో వేగంతో పనులు కొనసాగి నాయి. రోడ్డుకు మధ్యలో నుండి రెండు దిక్కులా 50 ఫీట్ల దూరంలో డ్రైనేజీ ని నిర్మించారు.డ్రైనేజీ ని నిర్మించిన తర్వాత డ్రైనేజీ పక్కన కొత్త విధ్యుత్ టవర్ల కొరకు భూమిలో తవ్వి ఫ్రేములను పిల్లర్లు గా బిగించారు. ఈయొక్క డ్రైనేజీ నిర్మాణంలో భాగం గా 50 ఫీట్ల హద్దు లో డ్రైనేజీ నిర్మాణంలో కొందరి ఇండ్లు కూడా పాక్షికంగా , మరి కొందరి ఇండ్లు పూర్తిగా కోల్పోవటం జరిగినది.

అయితే పాత రోడ్డుకు మధ్యలో నుండి రెండు వైపులా 50 ఫీట్ల హద్దులో డ్రైనేజీ ని నిర్మించినారు . మూడు ఫీట్ల వెడల్పుతో డివైడర్ ని నిర్మించినారు. డ్రైనేజీని నిర్మించిన తర్వాత రోడ్డు కు మధ్యలో డివైడర్ ని నిర్మించినారు .

తర్వాత



డివైడర్ కి రెండు దిక్కుల వున్న పాత రోడ్డును కాకుండా విధ్యుత్ టవర్లు ఏర్పాటు చేసే స్థలం వరకు పాత రోడ్డు కు ఆదనం గా రోడ్డును వెడల్పు చేసి కొత్త రోడ్డును నిర్మించాల్సి వుండేది. కానీ కొత్త రోడ్డు నిర్మాణం పక్కకు పెడితే కనీసం పాత రోడ్డుకు పక్కకు రెండు వైపులా కనీసం రోడ్డును చదును కూడా చేయలేదు .ఈ యొక్క రోడ్డును వెడల్పు చేయటం మర్చిపోయినారా లేక వారు నిర్మించిన కాంట్రాక్ట్ పనులకు బిల్లులు మంజూరీ కాకపోవటం వలన పనులు ఆపి రోడ్డు వెడల్పు ను చేయకుండా ఆపినారా అని ప్రజలు అనుకుంటున్నారు.

రోడ్డును వెడల్పు చేయకపోవటం వలన,అలాగే పాత రోడ్డు పక్క నుండి డ్రైనేజీ వరకు వున్న స్థలాన్ని పాత రోడ్డుకు సమాంతరం గా చదును కూడా చేయలేదు .కేవలం పాత రోడ్డు మధ్య లోనే డివైడర్ ని ఏర్పాటు చేయటం వలన డివైడర్ కి రెండు వైపులా రోడ్డు ఇరుకుగా మారిపోయింది. ఇలా పాత రోడ్డు ఇరుకుగా మారిపోవటం వలన డివైడర్ కి రెండు దిక్కుల వెళ్ళే ప్రయాణికులకు ముఖ్యంగా ద్విచక్రవాహన ధారులకు రోడ్డు పై నుంచి వెళ్ళేప్పుడు పాత రోడ్డును ఆనుకుని వున్న స్థలాని పాత రోడ్డుకు సమాంతరం గా చదును కూడా చేయకపోవటం వలన ద్విచక్ర వాహన ధారులు రోడ్డు మీద నుండి వెళ్ళేప్పుడు వెనక నుంచి ఏదయినా వాహనము వస్తే రోడ్డు పక్కకు వెళ్లేందుకు అవకాశం కూడా లేకపోవటం వలన ప్రమాధాలకు దారి తీస్తుంది.ఇప్పటికయినా నాయకులు, అధికారులు స్పందించి సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని, అదే విధంగా వెంటనే పాత రోడ్డుకు ప్రక్క న రోడ్డును వెడల్పు చేసి పాత రోడ్డుకు సమాంతరముగా కొత్త రోడ్డును చదును చేసి కొత్త రోడ్డును నిర్మించి రోడ్డు వెడల్పు చేసి ప్రమాదం లు కాకుండా చూడాలి అని ప్రజలు కోరుతున్నారు.

# భద్రాచలంలో బంద్ సక్సెస్

- **దేశంలో ఫ్యాసిస్ట్ తరహా పాలన సాగుతుంది**
- **రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పతనం ఖాయం**
- **విజయవంతమైన కార్మిక సార్వత్రిక సమ్మె-గ్రామీణ బంద్**
- **బంద్ కు సహకరించిన వ్యాపార వర్గాలకు, సంస్థలకు అఖిలపక్ష పార్టీల ధన్యవాదాలు**







భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 16/ అక్షరం న్యూస్ :

కేంద్ర బిజెపి ప్రభుత్వంలో అందిస్తున్న కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతాంగ ,ప్రజా వ్యతిరేక విధానాలు నిర్వహిస్తూ కార్మిక సంఘాలు రైతు సంఘాలు అఖిలపక్ష పార్టీలు ఇచ్చిన పిలుపుమేరకు సార్వత్రిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ భద్రాచలం పట్టణంలో విజయవంతంగా ముగిసింది. తెల్లవారుజాము నుండి అఖిలపక్ష పార్టీ నాయకులు బస్టాండ్ వద్దకు చేరుకుని బస్సులు వెళ్లకుండా అడ్డుకున్నారు. పట్టణంలో వ్యాపార సంస్థలు, హెూటల్లు, పెట్రోల్ బంకులు, విద్యా సంస్థలు,చిరు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంధ్ పాటించి సహకరించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్లో జరిగిన సభలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పోదెం వీరయ్య, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, సిపిఐ భద్రాచలం నియోజకవర్గం నాయకులు రావులపల్లి రవికుమార్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎస్కె అజీమ్, సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా జిల్లా నాయకులు కెచ్చెల కల్పన లు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత గత పది సంవత్సరాల కాలంలో కార్పొరేట్ శక్తులకు, సంస్థలకు అనుకూల నిర్ణయాలు తీసుకుంటూ కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని విమర్శించారు. కార్మిక చట్టాలను కాలరాస్తూ 4 కోడ్ లు తీసుకువచ్చి కార్మిక హక్కులను నీరు కార్చే కుట్ర చేస్తుందని అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని, విదేశాలలో మూలుగుతున్న నల్ల డబ్బు వెనక్కి తెచ్చి ప్రతి పేదవాని ఖాతాలో 12 లక్షల రూపాయలు వేస్తానని, రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం చేస్తానని హామీలు ఇచ్చిన నరేంద్ర మోడీ ఏ ఒక్క హామీలు నెరవేర్చలేదని విమర్శించారు.గతంలో రైతాంగానికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఢిల్లీ వచ్చిన రైతులపై కేంద్ర ప్రభుత్వం నీటి పిరంగులు ప్రయోగించడం, భాష్పవాయువులు, రబ్బరు బుల్లెట్ల కాల్పులు చేయడం, రోడ్లపై మేకులు కొట్టి తీవ్ర నిర్బంధం ప్రయోగించి దేశద్రోహులు లాగ రైతులను రాజధానికి రాకుండా అడ్డుకునే ప్రయత్నం చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేకత నుండి బయటపడేందుకు అయోధ్య రామ మందిరం అంశాన్ని ముందుకు తీసుకు వచ్చిందని అన్నారు. మతాన్ని రాజ్యంలో ఛోప్పిస్తూ భారత లౌకికస్ఫూర్తిని దెబ్బతీసిందని అన్నారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ ఫెడరల్ స్ఫూర్తికి విగాతం కలిగిస్తోందని అన్నారు. కేంద్ర బిజెపి భారత రాజ్యాంగాన్ని హేళన చేస్తుందన్నారు. పౌర హక్కులు మృగ్యమైపోయాయని విమర్శించారు. నరేంద్ర మోడీ పాలనను ప్రశ్నించిన వారిపై దేశద్రోహం కేసులు పెట్టి జైలుకు పంపుతూ తీవ్ర నిర్బంధాలు ప్రయోగిస్తూ ఫాసిస్టు తరహా పాలన సాగిస్తున్నారని అన్నారు. ఆదాని అంబానీ మొదలగు కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న బిజెపికి నేడు జరిగిన భారత్ బంద్ కనువిప్పు కావాలని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పతనం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, కే బ్రహ్మచారి సీనియర్ నాయకులు బిబిజి తిలక్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి వెంకటరెడ్డి బండారు శరత్ బాబు, వై వెంకట రామారావు, ఈ సంతోష్ కుమార్, ఎన్. నాగరాజు, కాంగ్రెస్ నాయకులు సరేల్ల నరేష్, బుడగం శ్రీనివాస్, అడబాల వెంకటేశ్వర్లు, తంబళ్ల వెంకటేశ్వరరావు, సరెల్ల వెంకటేష్, వరుణ్, చింతిరాల సుధీర్, ఎదారి ప్రదీప్, సిందా, సిపిఐ నాయకులు ఎస్ కే బి నాయుడు, మా రెడ్డి శివాజీ, ఏపూరి వెంకటేశ్వరరావు, త్రిమూర్తులు, కొండబాబు భాస్కరరావు, సిపిఐ ఎంఎల్ ప్రజాపందా నాయకులు శివకుమార్, ఐద్వా నాయకులు డి సీతాలక్ష్మి, ఎం లీలావతి, జీవనజ్యోతి, గిరిజన సంఘం నాయకులు కుంజా శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కోరాడ శ్రీనివాస్, డివైఎఫ్ఐ నాయకులు డి సతీష్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సంద్ర భూపేంద్ర, మాల మహానాడు జిల్లా కార్యదర్శి దాసరి శేఖర్, దళిత సంక్షేమ సంఘం నాయకులు ముద్దా పిచ్చయ్య, మైనారిటీ నాయకులు మునాఫ్, షఫీ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సావిత్రి, ఇతర కార్మిక సంఘాల నాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు...

# అత్యధిక దిగుబడులతో రైతుల ఇంటా కాసుల వర్షం

**• ఎకరానికి 50 టన్నులు పైగా దిగుబడి సాధించిన రైతులికి ప్రోత్సాహక అవార్డులు అదించిన ఐటీసీ... మొత్తం 26 మంది రైతులకి ఏరియా వైజ్ గా అవార్డులను ప్రకటించారు...**

**• రైతే దేశానికి వెన్నుముక, రైతు కి అండగా ఉంటాం!**

**• అపోహలు నమ్మొద్దు.. మీ బంజార భూములను సస్యశ్యామలం చేసుకోండి ...ఐటీసీ ఉన్నత అధికారులు**

**• తెలంగాణ, ఆంధ్ర, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో విరివిగా నాటుతున్న జామాయిల్ మొక్కలు.. రైతుకు సబ్సిడీ తో ప్రపంచ స్థాయి నర్సిరి నుండి వచ్చిన మేలు రకం మొక్కలను అందిస్తున్న ఐ టి సి ....**

**• సబ్సిడీ ప్రోత్సాహకాలు తోపాటుగా అవార్డుల అందిస్తున్న, ఐ టి సి ...**






భద్రాద్రి కొత్తగూడెం /సారపాక/ఫిబ్రవరి 16/ అక్షరం న్యూస్ : ఆసియా ఖండం లో అతిపెద్ద పేపర్ కర్మాగారంగా ఉన్నటువంటి ఐ టి సి పి ఎస్ పిడి లో ప్లాంటేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రైతు సదస్సును ఏర్పాటు చేశారు.. ఈ సమావేశం లో జామాయిల్ పంట లో అత్యధిక దిగుబడి వచ్చిన రైతుల్ని గుర్తించి వారికి అవార్డులను అందజేశారు ఈ సమావేశంలో ఐటీసీ ఉన్నత అధికారులతో పాటు మూడు రాష్ట్రాల వ్యాప్తంగా ఉన్న పలువురు రైతులతో పాటుగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రొఫెసర్ లక్ష్మీనారాయణమ్మ కూడా రైతు సదస్సులో పాల్గొన్నారు.నేను స్వయంగా పంట వేసి లాభపడ్డ అంటూ భద్రాద్రి కొత్తగూడెం లోని ఒక బంజారా రైతు సభ లో తోటి రైతు లతో తన అనుభవాలను పంచుకున్నాడు. ఇంకొక రైతు మాట్లాడుతూ జామాయిల్ పంట నా ఇంటి రూపురేఖల్ని మార్చివేసింది అని మొదటి కలప తో వచ్చిన డబ్బుతో కూతురు పెళ్లి జరిపించాను. రెండువ సారి వచ్చిన రాబడి తో బహుళ అంతస్తు భవనాన్ని నిర్మించుకోవడానికి కారణమైందని ఒక రైతు తెలిపారు.రైతు అడిగిన ప్రశ్న కి మార్కెటింగ్ మేనేజర్ సురేష్ రెడ్డి సమాధానము ఇస్తూ, క్లోనింగ్ మొక్కల యొక్క వేర్లు లోపల రెండు అడుగులు తిన్న గా, మూడు అడుగుల వరకే అడ్డంగా వెళ్తాయని అక్కడ వరకే ఉన్న నీటి వనరులు ఉపయోగించుకుంటాయి అని, వర్షభావ పరి స్థితులను తట్టుకోగల సామర్థ్య ఈ మొక్కల కి ఉంటాయి అని అన్నారు. మీ పంట దళారుల చేతిలో పెట్టి మోసపోవద్దు అని ఐటిసి రామెటీరియల్ క్లస్టర్ మేనేజర్ రైతులకి సూచించారు.

ప్లాంటేషన్ విభాగపు అధికారి విశ్వకర్మ మాట్లాడుతూ ఉన్నత వంగడాలతో సృష్టించిన క్లోనింగ్ మొక్కలను సబ్సిడీతో రైతుకు రెండున్నర రూపాయలకు అందించడం జరుగుతుందని అదే ప్రవేట్ నర్సరీలో అయితే నాలుగు నుంచి ఐదు రూపాయలు కొనుగోలు చేయాల్సి వస్తుందని, 20 కిలోమీటర్ల రేడియస్ పరిధిలో ఉన్న రైతులకి ఆ మొక్కలను ఉచితంగా ఇవ్వటానికి ఐటిసి ముందుకు వచ్చిందని దాదాపు 8 మండలాల రైతులకి అవకాశం ఉందని దీని సద్వినియోగపరుచుకోవాలని , కిలోమీటర్లు పరిధిలో ఉన్న రైతులకి రూపాయికే మొక్క అందించినునట్లు తెలిపారు.సాగు విస్తీర్ణం 35000 హెక్టర్స్ 2023 -24 సీజన్లో.దాదాపు 5 కోట్ల మొక్కలు సబ్సిడి తో రైతు లకి అందించామని పేర్కొన్నారు రైతు సదస్సులో పలువురు రైతులు ని ఘనంగా సన్మానించి వారికి ఐటిసి మేమెంటో అందించిన ఐటీసీ సీఈవో వద్దిరాజు కులకర్ణి. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ మీతో నిన్న ఐటిసి ఉంది రేపు ఉంటుంది తరతరాలు ఐటిసి మీ వెంటే ఉంటుంది మీకు ఇచ్చే మొక్కకు సబ్సిడీ తోడ్పాటుతో పాటు ,మేము కలప కి సరైన గిట్టుబాటు ధర కల్పిస్తూ, కొత్త వంగడాలను మీకు అందిస్తూ అధిక దిగుబడులు కోసం సరైన సూచనలు సలహాలతో రైతుకు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఐటీసి యూనిట్ హెడ్ సిద్ధార్థ మహంతి,డివిజనల్ ప్లాంటేషన్ మరియు రా మెటీరియల్ వైస్ ప్రెసిడెంట్ సునీల్ పాండే , ఐటీసీ యూనిట్ ఫైనాన్స్ హెడ్ రాజశేఖర్ , రా మెటీరియల్ హెడ్ అమిత్ సింగ్ ,ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హనుమంతు కృష్ణయ్య 19వ వర్ధంతి సభను జయప్రదం చేయండి...

**దారేడు మాజీ సర్పంచ్ సిపిఐ నాయకులు బత్తిని సీతారాములు.**



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 16 / అక్షరం న్యూస్:/

ఫిబ్రవరి 18 ఆదివారం ఖమ్మం జిల్లా సిపిఐ సీనియర్ నాయకులు హనుమంతు కృష్ణయ్య 19వ వర్ధంతిని సభను జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు దారేడు మాజీ సర్పంచ్ బత్తిని సీతారాములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి విశేష కృషిచేశారని అన్నారు. ఈ వర్ధంతి సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనం నేని సాంబశివరావు సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమత్ రావు మహమ్మద్ మౌలానా పుచ్చకాయల కమలాకర్ తదితరులు పాల్గొంటారని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజానాట్యమండలి దళాలతో భారీ ప్రదర్శన అనంతరం భారీ బహిరంగ సభ కలదు అని పేర్కొకొన్నారు. సిపిఐ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు అందరూ హాజరు కాగలరని తెలిపారు.

## రోడ్డున పడ్డ ఆటో కార్మికులు ధర్నా

**ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్**



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ ఫిబ్రవరి 16(అక్షరం న్యూస్) గంభీరావుపేట మండల కేంద్రంలో మండల ఆటో యూనియన్ కార్మికుల ఆధ్వర్యంలో ధర్నా వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆటో కార్మికులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం వల్ల ఆటో కార్మికుల జీవనోపది కోల్పోయామని మహాలక్ష్మి పథకానికి మేము వ్యతిరేకం కాదని అటోలకు ఫైనాన్స్ కట్టలేక అటు కుటుంబాన్ని పోసించలేక ఇబ్బందులను గురవుతున్నామని ఆవేదనవ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆటో యజమానులు ఇబదుల్లా ఖాన్,మహేష్,జనార్ధన్, శ్రీనివాస్ ,బాబురావు,దయాకర్, రాజయ్య,రాజారామ్,దేవయ్య,తదితరులు పాల్గొన్నారు

## బాల,బాలికలు అప్రమత్తం గా ఉండాలి...




చొప్పదండి/ కరీంనగర్,ఫిబ్రవరి 16 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలోని రుక్మాపూర్, వెదురుగట్ట పాఠశాలల లో "స్నేహిత అవేర్నెస్ కాంపెయిన్ ఆన్ సేఫ్ చైల్డ్ హుడ్ " కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎంపీపీ చిలుక రవిందర్ మాట్లాడుతూ బాలికలు ఎదుర్కొంటున్న వేదింపులు, ఆకతాయిలతో ఎదుర్కొంటున్న సమస్యలు, సెల్ ఫోన్ వాడటం వలన నష్టాలు, మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉండాలని,విధ్యార్థుల్లో అవగాహన పెంపొందించారు. డిసిపిఓ కవితాదేవి మాట్లాడుతూ సమాజములో బాలికలపై జరుగుతున్న మోసపూరితమైన అగయిత్యాలనుండి ఎలాంటి జాగృత్తలు తీసుకోవాలని విద్యార్థులకు వివరముగా తెలియజేసారు. 1099. చైల్డ్ హెల్ప్ లైన్ గూర్చి తెలియజేసినారు . షీ టీమ్ అధికారి స్వప్న మాట్లాడుతూ మొబైల్ ద్వారా ' అమ్మాయిలను ఏవిధంగా బ్లాక్ మెయిల్ చేస్తారో తెలిపినారు.ఈ కార్యక్రమములో మండల విద్యాధికారి ఏ.వేణుకుమార్ ,మండల మెడికల్ ఆఫీసర్ డా.శైలేంద్ర, డిసిపిఓ అధికారి కవితాదేవి, ఐసీడీఎస్ సూపర్వైజర్ రమాదేవి, షీటీమ్ అధికారి ఏ.స్వప్న, గ్రామపంచాతి సెక్రెటరీలు మహితాబ్, శ్రీనివాస్, పాఠశాల ఇన్చార్జ్ ,పుధానోపాధ్యాయురాలు జి. శ్రావణి, ఉపాధ్యాయులు, సి.ఆర్.పి లు సురేందర్ , విద్యార్థిని, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో 16 మంది కార్పొరేటర్ల ఆందోళన

**• అవిశ్వాస తీర్మానం ఎప్పుడు నిర్వహిస్తారంటూ నిలదీత**

**• వి వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేసిన కార్పొరేటర్లు**

**• అవిశ్వాసం ప్రవేశపట్టడానికి ముఖ్య కారణం మేయర్ అవినీతికి పాల్పడ్డారు. మేయర్ అవినీతిని నిరూపించేందుకు తామంతా సిద్ధంగా ఉన్నట్లు కార్పొరేటర్లు తెలిపారు.**

**• ఒక్కొక్క కార్పొరేటర్ కి కోటి రూపాయలు ఆఫర్ చేశారు.**

**• ఈ నెల 22 వ తేదీన బలప్రదర్శన ఉంటుందని తెలిపిన కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**

**• ఆసక్తికరంగా మారిన బండ్లగూడ జాగీర్ రాజకీయం**





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 16/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ లో అవిశ్వాస తీర్మాణం ఎప్పుడు చేపడుతారని కార్పోరేషన్ కార్పొరేటర్లు శుక్రవారం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం కార్పోరేషన్ కార్యాలయం వద్ద 16 మంది ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ అవిశ్వాస తీర్మానం పై హై కోర్టు స్టే విధింపుపై మండి పడ్డారు. 30 రోజుల్లో జరగాల్సిన అవిశ్వాస తీర్మానం ప్రక్రియను 34 రోజుల వ్యవధి ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించారు. 16 వ తేదిన అవిశ్వాస తీర్మానం పై బలప్రదర్శన ఉండగా కమిషనర్ హై కోర్టు స్టే ఇచ్చిందని తెలిపారు. అవిశ్వాస తీర్మానంపై హైకోర్టు స్టే ఇచ్చిందంటూ 16 కార్పొరేటర్లకు స్టే ఆర్డర్ కాపీలను కమీషనర్ అందజేశారు. 22 వ తేదీన బలప్రదర్శన ఉంటుందంటూ స్టే ఆర్డర్ లో ఉందని అన్నారు. న్యాయస్థానం కూడా అవినీతి పరులకు కొమ్ముకాస్తుందని, మేయర్ మహేందర్ గౌడ్ తన అధికారాన్ని అడ్డం పెట్టుకొని అవినీతికి పాల్పడ్డారనీ కార్పొరేటర్లు ఆరోపించారు. మేయర్ అందిన కాడికి దండుకున్నాడని ఆరోపించారు. అవినీతి అక్రమాలకు పాల్పడిన మేయర్



ను ఎట్టి పరిస్థితుల్లో గద్దే దించుతామని ధీమా వ్యక్తం చేశారు. 16 మంది కార్పోరేటర్లకు మేయర్ మహేందర్ గౌడ్ రూ.16కోట్లు ఆఫర్ చేశారని, కానీ ఆ ఆపర్ కు తాము లొంగలేదన్నారు. అవినీతిని అంతమొందించడం తమ లక్ష్యమన్నారు. అవినీతి పరుడైన మేయర్ ను గద్దే దించుతామని, అతను చేసిన అవినీతి, అక్రమాలు బయట పెట్టి అతనికి సహకరించిన వారి బండారం బయట పెడుతామని 16 మంది కార్పొరేటర్లు వెల్లడించారు.

## ఘనంగా సూర్యనారాయణ స్వామి కళ్యాణం



నల్గొండ /అడవిదేవులపల్లి/ ఫిబ్రవరి 16 /అక్షరం టౌన్ న్యూస్:

అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని సత్రశాల యందు రథసప్తమి సందర్భంగా బౌద్ధమా దేవాలయం లో కొలువైన ఉషా పద్మిని ఛాయా సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి షష్టమ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు సూర్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని పుణ్య దంపతులు పద్మశెట్టి కోటేశ్వరరావు మరియు లక్ష్మి చేతుల మీదుగా ఆలయ పూజారి యడవల్లి రఘురామ శర్మ గారిచే నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిధార్థ ,వింజ్జం శ్రీధర్ కురాకుల మంగమ్మ చిన్నరామయ్య, ఎంపీపీ బాలాజీ జడ్పీటీసీ సేవ్య నాయక్ వైస్ ఎంపీపీ కురాకుల మల్లీశ్వరి గోపినాథ్ %సావీజ% మాజీ డైరెక్టర్ పోలు నాగార్జున ,మాజీ సర్పంచీలు కుర్ర పకీర కుర్ర శ్రీను తహసిల్దార్ సురేష్ కుమార్ ,ఎంపీవో లలిత సుబ్బారెడ్డి ఎస్సై హరి బాబు ఆర్ఐ రామకృష్ణ మరియు గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాలకమండలి సమావేశానికి సకాలంలో ఏర్పాట్లు చేయాలి....పిఓ ప్రతిక్ జైన్

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 16/ అక్షరం న్యూస్ : ఈ నెలలో జరగబోయే ఐటీడీఏ పాలకవర్గ సమావేశానికి ఎటువంటి అసౌకర్యం, లోటుపాట్లు కలగకుండా ఎజెండా ప్రకారము మీకు అప్పగించిన పనులను సమర్థవంతంగా సంబంధిత యూనిట్ అధికారులు నిర్వహించి మీ యొక్క కార్యాలయం ప్రగతి నివేదికలను సిద్ధంగా ఉంచుకొని పాలకవర్గ సమావేశం విజయవంతంగా జరిగేటట్లు కృషి చేయాలని, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ సంబంధిత యూనిట్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం నాడు తన చాంబర్లో ఐటీడీఏ కార్యాలయంలోని వివిధ విభాగాలలో పనిచేయుచున్న యూనిట్ అధికారులతో ఈ నెలలో జరగబోయే ఐటీడీఏ పాలకవర్గ సమావేశానికి తీసుకోవలసిన చర్యలపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ కార్యాలయంలో జరగబోయే పాలకవర్గ సమావేశానికి గౌరవ తెలంగాణ రాష్ట్ర మంత్రులతో పాటు జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు , జడ్పీ సీఈఓ లు, ఎమ్మెల్సీలు, శాసనసభ్యులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు ఇతర రాజకీయ ప్రజాప్రతినిధులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ మహబూబాబాద్, ఖమ్మం జిల్లా కలెక్టర్ తో మొదలుకొని వివిధ శాఖల జిల్లా అధికారులు వారికి సంబంధించిన ప్రగతిని గౌరవ మంత్రివర్యుల సమక్షంలో ఐటీడీఏ అభివృద్ధి సంక్షేమ పథకాలు, గిరిజనులకు ఏ విధముగా అమలు చేస్తున్నవి, తదితర అంశాల గురించి చర్చించడం జరుగుతున్నందున, సంబంధిత యూనిట్ అధికారులు మీ శాఖకు సంబంధించిన ప్రగతిని గిరిజనులకు చేరవేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించిన అంశాలను, నివేదికల రూపంలో తయారు చేసుకొని ఉంచుకోవాలని, అలాగే బడ్జెట్ కు సంబంధించిన ప్రపోజల్ వెంటనే పై అధికారులకు నివేదించి బడ్జెట్ను తెప్పించుకోవాలని, ఐ టి డి ఏ కార్యాలయంతో పాటు పాలకవర్గ సమావేశం జరిగే గిరిజన భవనం, పరిసరాలు మరియు కార్యాలయం గదులు సమావేశం హాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. గత పాలకవర్గ సమావేశంలో గౌరవ మంత్రివర్యులు, శాసనసభ్యులు ఏ ఏ శాఖలకు సంబంధించిన అంశాలు, సమస్యల గురించి తెలియజేశారో వాటిని పరిష్కరించి నివేదికలు పంపించిన జాబితాలు సంబంధిత యూనిట్ అధికారులు వారికి తెలియజేయడానికి దగ్గర ఉంచుకోవాలని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన ఐటీడీఏకు చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందని, అటువంటి చెడ్డ పేరు రాకుండా ప్రతి యూనిట్ అధికారి బాధ్యతగా తమ విధులు నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్ ఓ సురేష్ బాబు ,డి ఎం జి సి సి విజయ్ కుమార్, ఏవో భీమ్ ,డిటి ఆర్ ఓ ఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏడి అగ్రికల్చర్ భాస్కర్, ఏపీఓ పవర్ మునీర్ పాషా, ఏసీఎంవో రమణయ్య, జేడీఎం హరికృష్ణ, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



## వనవాసి విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేసిన తహసిల్దార్ భరణి బాబు








**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ ఫిబ్రవరి 16:** మాజీ మండల విద్యాశాఖ అధికారి దివంగత కేవీ నరసింహారావు మూడవ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు కుమార్తెలు కాముని వెంకట శివరామకృష్ణ దంపతులు రమాదేవి శేషగిరి దంపతులు వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీమ్ విద్యాలయం విద్యార్థులకు సుమారు 25 వేల రూపాయల విలువగల దుస్తులను స్కూల్ బ్యాగ్స్ 25 కేజీల బియ్యాన్ని అందజేశారు. దాతలు అందించిన దుస్తులను తహసిల్దార్ భరణి బాబు విద్యార్థులకు అందజేశారు. అనంతరం తాహసిల్దార్ భరణి బాబు మాట్లాడుతూ దివంగత కేవీ నరసింహారావు మారుమూల మన్యం లోని ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారన్నారు. దాతలకు నిలయ కమిటీ సభ్యులు హృదయ పూర్వకమైన కృతజ్ఞతాభివందనములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విశ్రాంతి ఉపాధ్యాయులు దొడ్డి తాతారావు మీకోసం మేమున్నాం సంస్థ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ సీనియర్ జర్నలిస్ట్ మందు మూల నరసింహారావు గ్రామీణ అవార్డు గ్రహీత దొడ్డ ప్రభుదాస్ వనవాసి కళ్యాణ పరిషత్ బాధ్యులు పెద్దాడ ఆశాలత బందా స్వరూపరాణి కోరం సూర్యనారాయణ మల్లాది సుబ్రహ్మణ్యం తాటి పాపారావు గోగికార్ రామ లక్ష్మణ్ గొంది ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ ఎంపికైన వి ప్రియాంక



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి16/అక్షరం న్యూస్:** మండల పరిధిలో జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం తప్పెట్ల మొరుసు గ్రామానికి చెందిన వి ప్రియాంక గత సంవత్సరం రాసిన గురుకుల పరీక్షల్లో ఈ సంవత్సరం ఇచ్చిన ఫలితాల్లో సత్తా చాటింది. ఆమె మారుమూల గ్రామం నుండి గురుకులాల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్‌గా ఎంపికైనందున వారి కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదివితే తల్లిదండ్రులకు మన గ్రామానికి మంచి పేరు తీసుకురావచ్చని ఆమె తెలిపారు.

## మాదిగ ఉద్యోగస్తుల ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కు ఘన సన్మానం...



**సూర్యా పేట నేరేడు చర్ల ఫిబ్రవరి 15(అక్షరం న్యూస్):** మాదిగ ఉద్యోగస్తులు తరఫున నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా ఎన్నుకోబడినటువంటి బచ్చలకూరి ప్రకాశాను శుక్రవారం సూర్యాపేట జిల్లా మాదిగ ఉద్యోగస్తుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పగడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల మండల ఉద్యోగస్తులంతా కలిసి చైర్మెన్ ని కేక్ కట్ చేపించి శాలువాళ్ళతో పూలదండలతో ఘనంగా సన్మానించడం జరిగినది. ఇట్టి సన్మానానికి ఎం ఈ ఎఫ్ మాదిగ ఉద్యోగస్తులంతా పాల్గొన్నారు.

## నేడు మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా పలు కార్యక్రమాలు


**- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 16/అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బీ.ఆర్.ఎస్ అధినేత తెలంగాణ ఉద్యమ ధీరులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం పురస్కరించుకుని శనివారం పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం వ్యాప్తంగా సేవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రామగుండం మాజీ ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ తెలిపారు. శనివారం రోజునా ఉదయం 10 గంటలకు గోదావరిఖని ప్రధాన చౌరస్తా బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం లో కెక్ కటింగ్, 11 గంటలకు మెడికల్ కళాశాలలో రోగులు పండ్ల పంపిణీ 12 గంటలకు విలేజ్ అంతర్గాంలో గిఫ్టేఏ స్మేల్ లో భాగంగా పేద మహిళ నూతన ఇల్లు బహుమతిగా అందించనున్నమని తెలిపారు. 2 గంటలకు పెద్దపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం లో కెక్ కటింగ్ స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చేపడుతున్నమని బీ.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు అనుబంధ సంఘాలు తెలంగాణ ఉద్యమ కారులంతా పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.

## శాంతి భద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి

**-ఎస్సై విజయ్ భాస్కర్**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి16/అక్షరం న్యూస్:** మండల పరిధిలో జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో శుక్రవారం నూతన ఎస్సై విజయ్ భాస్కర్ బాధితులు చేపట్టాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంరక్షణ ముఖ్యమని, శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి ఉంచుతామని అలాగే పాత నేరస్థులపై నిఘా ఉంచుతామన్నారు. చట్టాలను ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు చేపడతామని ఆయన అన్నారు. గతంలో నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణా మండల్ లో మహబూబ్నగర్ విఆర్ విధులు నిర్వహించి తిరిగి అయిజ కు వచ్చానని తెలిపారు. ప్రజలకు సమస్యలు తలెత్తకుండా చేసే ప్రయత్నం చేస్తానని తెలిపారు.

# నరేంద్ర మోడీ మెడలు వంచి దేశవ్యాప్తంగా గ్రామీణ బంధు సమ్మెలో పాల్గొన్న కార్మిక వర్గానికి విప్లవ జై జైలు




**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 16/అక్షరం న్యూస్:** కార్మిక రైతు సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త గ్రామీణ బంధు సమ్మెలో ప్రధాని నరేంద్ర మోడీ మెడలు వంచి పాల్గొన్న కార్మికులకు రైతులకు ప్రజలకు విప్లవ జె జేలు జయజయలు తెలియజేశారు. గ్రామీణ బంధు పారిశ్రామిక సమ్మె సందర్భంగా గోదావరిఖని చౌరస్తాలో కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కార్మిక సంఘాల జేఏసీ నాయకులు సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమార్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఈ రాజేందర్,నాయకులు తోకల రమేష్,ఏఐటియుసి నాయకులు రామన్న, టి ఎన్ టి యు సి నాయకులు ఏడుకొండలు మాట్లాడుతూ నేడు దేశంలో కొనసాగుతున్న ప్రభుత్వం పెట్టుబడిదారులకు వంత పడుతోందని అన్నారు. పేదల, బడుగు బలహీన వర్గాలైన కార్మిక వర్గం నడ్డి విరుస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు ధారాధత్వం చేస్తుందని వీరాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల్లో 100% వాటాలను తెగ నమ్ముతుందని నేషనల్ మానిటైజేషన్ పైపులైన్ ఎన్.ఎం.పి పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో ప్రవేట్కరిస్తుందన్నారు ఉద్యోగుల కష్టార్జితమైన పిఎఫ్ పెన్షన్ నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ మ్యూచువల్ పండు సంస్థలకు కట్టబెడుతుందన్నారు సింగరేణిలోని నాలుగు బొగ్గు గనులను వేలం వేయడానికి విశ ప్రయత్నం చేసిందన్నారు కార్మికులు మధ్యతరగతి ప్రజల్లో అత్యధికులు పాలసీదారులుగా ఉన్న ఎల్ఐసి వాటాలను అమ్మేందుకు తెలపడిందన్నారు. కార్పొరేట్ల ఎగ్గొట్టిన రుణాలతో ప్రభుత్వంగా బ్యాంకులను నిర్వీర్యం చేస్తుందన్నారు ఈ విధానాలు ఉద్యోగుల భద్రతతో పాటు దేశ ఆర్థిక స్వావలం మనకే ముక్కు వర్తిస్తుందని అనేక త్యాగాలతో పోరాడుసాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను తెచ్చిందని కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికిందన్నారు సమ్మె హక్కును కాలరాసిందన్నారు పిఎఫ్ ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేసిందన్నారు తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి తెస్తుందన్నారు కాంట్రాక్టు లేబరు విధానము అన్ని రంగాల్లో మరింత పెంచి శ్రమదోపిడికి గురిచేస్తుందన్నారు కనీస వేతనం నెలకు 26,000 నిర్ణయించేందుకు బిజెపి ప్రభుత్వం అంగరించడం లేదని కోట్లాదిమంది కార్మికులకు వర్తించే ఈపీఎఫ్ పెన్షన్ నెలకు పదివేలకు పెంపు సిఎంపిఎఫ్ ను రద్దుచేసి పాత పెన్షన్ ఓపిఎస్ ను పునరుద్ధరణ ను వ్యతిరేకిస్తుందన్నారు. ఈ నరేంద్ర మోడీ ప్రభుత్వ కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈరోజు దేశవ్యాప్తంగా సమ్మెలో పాల్గొన్న రైతులు కార్మికులపై నిర్బంధాన్ని ప్రయోగించి లాంటి చార్జీలు చేయడాన్ని ఈ సందర్భంగా ఖండించారు ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని అన్నారు.

లేనట్లయితే కార్మిక రైతుల గ్రహ ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నుండి మొగిలిచర్ల సురేష్ ,మండేద్దుల మల్లేష్,ఎం దుర్గయ్య ఎడ్ల రవికుమార్,మార్తా రాములు,కంది చంద్రయ్య, మల్లేశం,రాయమల్లు,వీరేశం,ఐ సాంబయ్య, ఈ చంద్రయ్య,లక్ష్మి,రాధా, అయ్యావుల శ్రీకాంత్, మర్రి శ్రావణ్, మహేందర్ ఆర్ శ్రీనివాస్, రూపేష్, బైరి రాకేష్, సోన్నాయిల శివకుమార్,నేతాజీ,మధు,సది, ఆర్.మొగిలి,ఏశ్రీనివాస్,వేణు,యు.శ్రీనివాస్, బి.రవి,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా అరెస్టు చేసిన నాయకులను వెంటనే కోర్టులో హాజరుపరచాలి

**- సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పెద్దపల్లిజిల్లా కమిటీ ప్రజా సంఘాలు**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 16/అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం ప్రాంతంలో సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్ అన్న వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గోపన్న తో పాటు మరో ఇద్దరు కామ్రేడ్స్ ను తెలంగాణ పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కమిటీ,ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండిస్తుంది. ఇటీవల కాలంలో నూతనంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విప్లవ కారులపై నిర్బంధాన్ని ప్రయోగించడం, ఉద్యమకారుల ను అక్రమంగా అరెస్టు చేయడం,ప్రజా ఉద్యమాలను అణాసివేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం. అరెస్టు చేసిన నాయకులను వెంటనే కోర్టులో హాజరు పరచాలని, వారికి ఎలాంటి ప్రాణహాని తలపెట్టొద్దని సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కే విశ్వనాథ్ డిమాండ్ చేశారు. ఆదివాసి హక్కుల కోసం, ఏజెన్సీ చట్టాల పరిరక్షణ కోసం,ఆదివాసీలు, గిరిజనులు సాగు చేసుకుంటున్న భూముల కోసం,వెనుకబడ్డ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం అనేక సంవత్సరాలుగా అజ్ఞాత జీవితం గడుపుతున్న కామ్రేడ్ అశోక్ అన్నను ఇతర కామ్రేడ్స్ ను అరెస్టు చేయడం దుర్మార్గం అన్నారు. ప్రజలందరూ ఈ అక్రమ అరెస్టులను ఖండించాలని పిలుపునిచ్చారు.



# జిల్లా కేంద్రంలో విజయవంతమైన భారత్ బంద్

**- స్వచ్ఛందంగా బందును పాటించిన దుకాణదారులు , డిపో కె పరిమితమైన ఆర్టీసీ బస్సులు**
**- కార్పోరేట్‌కు ఊడిగం చేస్తున్న బిజేపిని సాగనంపుదాం, దేశ సంపదను దోచిపెడతామంటే చూస్తూ ఊరుకోం**
**- కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తాం**
**- భారత్ బంద్ ఢిల్లీ పీఠాన్ని కుదిపేసింది**
**- వామపక్షాలు, విపక్షాల జిల్లా నేతలు**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి.16/ అక్షరం న్యూస్:** దేశవ్యాప్తంగా కార్మికుల, రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం భారత్ బంద్ ప్రశాంతంగా సాగింది . సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, బిఆర్ఎస్, న్యూ డిమోక్రసీ, ప్రజాపంథా, టిజెఎస్ పార్టీలు, అనుబంధ కార్మిక, రైతు, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రజా వ్యతిరేక చట్టాలకు నిరసనగా ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలు, బ్యాంకులు, ఆర్టీసి, ప్రజా రవాణ, వ్యాపార, వాణిజ్య సంస్థలు మూతపడ్డాయి, ఉద్యోగులు, కార్మికులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతుల సమస్యలను పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ డిమాండ్ చేశారు.

**కొత్తగూడెంలో వామపక్షాలు, విపక్షాల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ...**

కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్న బీజెపి ప్రభత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారని, ప్రజా, రైతు, ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజల భాగస్వామ్యంతో ఉద్యమాలను ఉధృతం చేసి కేంద్రానికి కంటిమీద కునుకులేకుండా చేస్తామని వామపక్ష, విపక్షాల నేతలు స్పష్టం చేశారు. కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతు రైతు వ్యతిరేక విధానాలు, మతతత్వ విధానాలను నిరసిస్తూ వామపక్షాలు, విపక్షాలు, రైతు సంఘాల శురవారం చేపట్టిన సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ పిలుపుమేరకు జిల్లా కేంద్రంలో విజయవంతమైంది. ప్రజా వ్యతిరేక చట్టాలకు నిరసనగా ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలు, బ్యాంకులు, ఆర్టీసి, ప్రజా రవాణ, వ్యాపార, వాణిజ్య సంస్థలు మూతపడ్డాయి, ఉద్యోగులు, కార్మికులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు. బంద్‌ను పురస్కరించుకొని సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, బిఆర్ఎస్, న్యూ డిమోక్రసీ, ప్రజాపంథా, టిజెఎస్ పార్టీలు, అనుబంధ కార్మిక, రైతు, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని ఓల్డ్ డిపో సెంటర్ నుంచి బస్టాండు సెంటరులో ఏర్పాటు చేసిని సభావేదిక వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు.

**అన్నదాతలపై మోడీ ప్రభుత్వ దమనకాండను ప్రతిఘటించాలి జిల్లా నేతలు**

బస్టాండు సెంటరులో ఏర్పాటు చేసిన సభలో నాయకులు మాట్లాడుతూ మోడీ ప్రజలకోసం కాకుండా కార్పోరేట్ సంస్థలకోసమే పనిచేస్తున్నారని, ప్రజాస్వామ్య హక్కులను ఖూని చేస్తూ చట్టసభల్లో ఉన్న మందబలంతో ప్రజా, కార్మిక, ఉద్యోగ వ్యతిరేక నిర్ణయాలు, చట్టాలు చేస్తున్నారని అన్నారు. అదానీలు, అంబానీలు, ఆమెజాన్, వాల్‌మార్ట్ వంటి కార్పోరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే చట్టాలు చేస్తూ కార్మికులు, రైతులు, ప్రజల మెడకు ఉరిబిగించే చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. పాలకుల పన్నుల దాహం వల్ల వంట గ్యాస్, డీజిల్, పెట్రోల్, నిత్యావసరాలు, ఎరువుల ధరలు పేద, మధ్యతరగతి వర్గాల నడ్డి విరుస్తున్నాయని, ఉత్పత్తిదారులైన కార్మికులను కూడా వదలకుండా వారు సాధించుకున్న హక్కులను, చట్టాలను నిర్వీర్యం చేసే కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. ఆక్స్ఫామ్ నివేదిక ప్రకారం దేశంలో 80 కోట్లమంది దారిద్ర్య రేఖ దిగువకు చేరడం కేంద్ర తీసుకుంటున్న నిర్ణయాలే కారణమన్నారు. ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేస్తూ, కార్మికులు, ఉద్యోగులు, రైతులపై ముప్పేటదాడికి పాల్పడుతున్న మోడీకి తగిన రీతిలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ఉద్యోగులను, కార్మికులను రోడ్డుపాలు చేస్తున్నారని విమర్శించారు. భరత్ బంద్ సందర్భంగా ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తలుపుతున్న అన్నదాతలపై మోడీ ప్రభుత్వ దమనకాండను ప్రతిఘటించాలని కోరారు. అంతకుముందు కొత్తగూడెం బాస్ డిపో ప్రధానద్వారం ఎదుట ధర్నా నిర్వహించి బస్సుల రాకపోకలను అడ్డుకున్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు జలీల్ పాషా, ప్రజాపంథా జిల్లా నాయకులూ కెచ్చల రంగయ్య, న్యూ డిమోక్రసీ జిల్లా నాయకులు కందగట్ల సురేందర్, ఎల్ విశ్వనాథం, ముద్దా బిక్షం, బిఆర్ఎస్ నాయకులూ శంకర్ రెడ్డి సభలో మాట్లాడారు. నరాటి ప్రసాద్, వీరన్న, పి సతీష్ అధ్యక్షతన జరిగిన సభలో వివిధపార్టీలు, ప్రజా సంఘాల నాయకులు నాయకులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్యా శ్రీనివాస్, గెద్దాడి నగేష్, కె రత్నకుమారి, ఏజే రమేష్, అన్నవరపు సత్యనారాయణ, మంద నర్సింహారావు, భూక్యా రమేష్, లిక్కి బాలరాజు, గౌని నాగేశ్వర్ రావు, కంబాల కృష్ణ, వీరభద్రం, ఆదినారాయణ, బానోత్ రమేష్, మల్లికార్జున్, వై గొపాలరావు, జాటోత్ కృష్ణ, సంధ్య, లక్ష్మి, బాలరెడ్డి, అంతయ్య, గౌనె మని, విజయలక్ష్మి, వెంకటరమణ, బత్తుల సురేష్, గౌనె సురేష్, సర్వేశ్, రవి చౌదరి, కిలారు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## పినపాక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత్ బంద్ కార్యక్రమం విజయవంతం ...



**భద్రాద్రికొత్తగూడెం, పినపాక, ఫిబ్రవరి16(అక్షరం న్యూస్):**పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలక మేరకు పినపాక మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం నాయకత్వాన శుక్రవారం ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల ఆధ్వర్యంలో భారత్ బంద్ కార్యక్రమాన్ని బయ్యారం క్రాస్ రోడ్ లో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రైతుల సమస్యలను పరిష్కరించాలని పినపాక మండలం అధ్యక్షులు డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం బడ వ్యాపారస్తులకు, దోపిడీదారులకు కొమ్ముకాస్తుందని అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని అన్నదాతల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. దేశవ్యాప్తంగా బందుకు ట్రేడ్ యూనియన్లు, రైతన్నలకు మద్దతుగా నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. రైతుల డిమాండ్లు పరిష్కరించకుంటే బిజెపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు గట్ల శ్రీనివాసరెడ్డి, బోడ రమేష్, బండారు సాంబయ్య, ఆరే శంకర్, నరసింహులు, కొంబత్తిని శ్రీను, నవాతి శ్రీను, స్వతంత్ర రెడ్డి, వార శంకర్, తాలూరి కాంతారావు, పూనం వెంకటేష్, కొమరం వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బూత్ లెవెల్ ఏజెంట్స్ నియామకం



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి16/అక్షరం న్యూస్:** మండల పరిధిలో ఏఐసీసీ కార్యదర్శి,మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం జరిగిన బూత్ లెవెల్ ఏజెంట్స్ సమావేశంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానంలో భాగంగా అయిజ పట్టణం లోని 26 పోలింగ్ బూత్ లకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు స్థానిక పాతబస్ స్టాండ్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బూత్ లెవెల్ ఏజెంట్స్ ను నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షవలి ఆచారి, అయిజ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాస్టర్ మధుకుమార్,కౌన్సిలర్ రాణెమ్మ,మద్దిలేటి,సాంబశివుడు, పాండురంగ,నర్సింహులు, చెన్నప్ప,శివరాజు, దూద్ పాషా,మహేంద్ర,ఈరన్న, తిరుమలేష్ ఆచారి, కొండ,రాముడు,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 16 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల నూతన ఎంపీడీవో గా గురువారం బాధ్యతలు చేపట్టిన నాగంపల్లి వీరేశం, శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో నర్సరీలను పరిశీలించారు. ముల్కనూర్, కొత్తపల్లి, ముత్తారం, గొల్లపల్లి, కొత్తకొండ, చంటయ్యపల్లి, మల్లారం గ్రామాల్లో నర్సరీలను ఆయన సందర్శించి కవర్లలో మట్టి, ఎరువులు నింపడం తదితర పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కల పెంపకం పై ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. పలు నర్సరీల్లో సీడింగ్ విధానం పూర్తయిందని, నర్సరీల నిర్వహణ బాధ్యత పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఇందులో ఎంపీఓ నాగరాజు, ముల్కనూర్ పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్ ఉన్నారు.

## బండలాగు పోటీలు విజేతలకు నగదు అందజేసిన సింగిల్ విండో మాజీ చైర్మన్ రాముడు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి16/అక్షరం న్యూస్:** మండల పరిధిలో ఉత్తనూర్ గ్రామంలో వెలసిన ధన్వంతరి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గురువారం నిర్వహించిన 6 పళ్ళ విభాగం బండలాగుడు పోటీల్లో 5 గురు ఎద్దుల జతలు విజేతలుగా నిలిచాయి. మొదటి బహుమతి చింతరేవుల కొండన్న, 2వ బహుమతి చిన్న రత్నం, 3వ బహుమతి జగన్మోహన్ రెడ్డి, 4వ బహుమతి శ్రీనివాస్ యాదవ్, 5వ బహుమతి గురునాథ్ ఎద్దులు కైవసం చేసుకున్నాయి. యజమానులకు సింగిల్ విండో మాజీ చైర్మన్ రాముడు నగదు అందించారు.

## విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలి



**జఫర్ గడ్, ఫిబ్రవరి16, అక్షరంన్యూస్ :** జనగామ జిల్లా జఫర్ గడ్ మండలంలోని పదో తరగతి పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థినీ విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో మెదులుతూ చదివి ఉత్తీర్ణత సాధించాలని ఎస్సెస్సీ ఇంటర్నల్ మార్కుల మండల పరిశీలకుడు మంగు జయప్రకాశ్ అన్నారు.జఫర్గడ్ మండలంలోని పది పాఠశాలల్లో శుక్రవారం తన టీం సభ్యులైన పెనుమాటి వెంకటేశ్వర్లు,కాసర్ల రమేష్ బాబు లతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన పలు పాఠశాలల్లో మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో పదోతరగతి చదువు హైస్కూల్ విద్య ఎంతో కీలకమైన దశ అన్నారు.పాఠశాలల్లో ఫార్మేటివ్ అసెస్మెంట్ రికార్డులను పరిశీలించి మూడు రకాల ప్రొఫార్మాలలో మార్కులు నమోదైనవా లేదా అనే విషయాన్ని అట్టి రికార్డులను పరిశీలించారు.అన్ని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు సబ్జెక్ట్ ఉపాధ్యాయులు ఎంతో నిబద్ధతతో విద్యార్థుల సామర్థ్యాలను నమోదు చేశారన్నారు.ఈ పరిశీలనలో హిమ్మత్ నగర్,తమ్మడపల్లి(జీ),జఫర్ గఢ్,తిడుగు ఉన్నత పాఠశాలలను సాంఘిక సంక్షేమ వెలుగు పాఠశాలను, మోడల్ స్కూలును సందర్శించారు.

# దేశ వ్యాప్త సమ్మెలో భాగస్వామ్యమైన సింగరేణి కార్మికులకు విప్లవ వందనాలు

**- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 16/అక్షరం న్యూస్:** దేశవ్యాప్తంగా బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాల కు వ్యతిరేకంగా రైతు సంఘాలతో పాటు కార్మిక సంఘాలు కలిసి ఇచ్చిన సమ్మెను శుక్రవారం దేశవ్యాప్త కార్మికులతో పాటు సింగరేణిలో సైతం సమ్మెతో ఐక్యత ను చాటుతున్న కార్మికులందరికీ పేరుపేరునా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు తరపున విప్లవాభివందనాలు.గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ ఏఐటియుసి,ఐఎన్టియుసి సంఘాలు సమ్మె నోటీసు ఇవ్వడానికి చూపిన శ్రద్ధ కార్మికులకు కేంద్ర ప్రభుత్వ విధానాలపై అవగాహన కల్పించడానికి ముందుకు రాకపోగా కొన్నిఏరియాలలో గెలిచినందుకు యాజమాన్యానికి అనుకూలంగా మారి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఐఎన్టియుసి, గుర్తింపు సంఘంగా పెద్దన్న పాత్ర పోషించాల్సిన ఏఐటియుసి సమ్మె చేయమని ప్రెస్ మీట్ లు పెట్టి సమ్మె పోస్టర్లు రిలీజ్ చేసి ఇప్పుడు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపడం అంటే గతంలో టీబీజీకేఎస్ ను విమర్శించి గెలిచాక పోరాటాలకు దూరమని చెప్పకనే చెబుతున్న తీరును సైతం కార్మికులు అర్థం చేసుకొని వారికి చెంపపెట్టు కలిగించేలా 50 శాతంకు పైగా కార్మికులు జరిగిన కొద్ది సమ్మె ప్రచారంతోనేఅవగాహన తెచ్చుకొని సమ్మెలో పాల్గొంటుంటే ఈ సంఘాలు బుద్ధి తెచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.కార్మికులను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ఉన్న కార్మిక సంఘాలు ప్రభుత్వ విధానాలపై సమ్మె నోటీసు ఇచ్చి తర్వాత సమ్మె చేయకుండా నిరసనలు తెలిపితే కార్మిక సంఘాలను నమ్మరని కార్మికులనువంచించడం లాంటి పరిస్థితిలు మంచిది కానందున ఇప్పటికైనా ఐక్య పోరాటాలలో కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికులకు అవగాహన కల్పిస్తూ చైతన్యవంతులుగా తీర్చిదిద్దాలని,సమ్మెకు తూట్లు పొడిచే విధానాలు మానుకోవాలని,మరోపక్క దేశ వ్యాప్తంగా,కొలిండియాలో సమ్మె జరుగుతుంటే సింగరేణిలో మాత్రం యాజమాన్యానికి అనుకూలంగా మారి ఫోన్లు చేయించుకుంటూ డ్యూటీలకు పిలిపించు కోవడం ఏ విధంగా సరైనదని గతంలో సమ్మె విషయం లో గుర్తింపు సంఘమైన టీబీజీకేఎస్ ను విమర్శించిన ఏఐటియుసి ఇప్పుడు అదే విధానాలతో సమ్మెను విచ్ఛిన్నం చేస్తూ ముందుకు పోతే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తన విధానాలు మార్చుకొని కార్మికుల పక్షాన నిలవాలని ఏరియాకు ఒక విధంగా ప్రవర్తించకుండా కార్మికుల పక్షాన పోరాటాలు చేయాలిని,యాజమాన్య ప్రభుత్వాల అనుకూల వైఖరిని విడనాడాలని హితువు పలికారు. ఈ ప్రెస్ మీట్ లో, అర్జీ1,కార్యదర్శి మెండె శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఆసరి మహేష్,పి ఆర్ చారి,ఎస్కే గౌస్, నంది నారాయణ,శంకర్, జే మల్లేష్,వెంకటేశ్వర్లు, తిప్పారపు రాజు,బొంకూరు సురేష్,సుభాష్, జలగం సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# ములుకనూరు సమ్మక్క సారలమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 16 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఈ నెల 21 నుంచి 24 వరకు సమ్మక్క సారలమ్మ జాతర జరుగనుంది. శుక్రవారం జాతర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. మినీ మేడారంగా పేరుగాంచిన, ఈ జాతరకు 45 ఏండ్ల చరిత్ర ఉంది. సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తున్న తరుణంలో తల్లుల గద్దెల వద్ద జాతర పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్ మాడుగుల వీరస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్,ఎంపీడీవో వీరేశం, ముల్కనూర్ ఎస్సై సాయిబాబు, ఎంపీఓ నాగరాజు, పంచాయతి కార్యదర్శి పూర్ణచందర్, కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, కోడూరి సరోజన, జాతర కమిటీ సభ్యులు మాడుగుల గోపి, శ్రీరామోజు సమ్మయ్య, కొదురుపాక శ్రీనివాస్, కాసగొని లలిత వెంకన్న, కొత్తపల్లి సమ్మయ్య యాదవ్, దొంతరబోయిన రవి, రుద్రాక్ష సాంబమూర్తి, సుతారి రాజమౌళి, గుడికందుల సమ్మయ్య, పెంటపుర్తి వీరారెడ్డి, జక్కుల ప్రకాశం యాదవ్, గనబోయిన కొమురయ్య, మాచర్ల సదానందం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి కార్పొరేట్ - మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దాం..

**- రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించాలి..**
**- అఖిలపక్ష నాయకులు బొంతు రాంబాబు,**
**- యర్రా బాబు, కంకణాల అర్జున్ రావు.**

**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 16 (అక్షరంన్యూస్):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతతత్వ, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ వైరా మండలంలో విజయవంతంగా నిర్వహించారు. శుక్రవారం అఖిలపక్ష రైతు, కార్మిక సంఘాలు ఆద్వర్యంలో వైరా నియోజకవర్గం కేంద్రంలో బైకులు, ఆటోలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎర్రా బాబు, సిపిఐఎంఎల్ (ప్రజాపంథా) జిల్లా కార్యవర్గ సభ్యులు కంకణాల అర్జున్ రావు మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులకు చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు కల్పించాలని, విద్యుత్ ప్రైవేటీకరణ బిల్లు నిలిపివేయాలని, కార్మిక హక్కుల హరించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, పిఎఫ్, ఇఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేసే విధానాలకు స్వస్తి పలకాలని, ప్రజా సంపద, సహజ వనరులను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు దోచి పెట్టకుండా ప్రజలు కేంద్ర ప్రభుత్వం విధానాలను ప్రతిఘటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ, రూరల్ కార్యదర్శులు సుంకర సుధాకర్ , తోట నాగేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి యామల గోపాలరావు, ఐఎన్.టియుసి నాయకులు గారపాటి అశోక్, ఐఎఫ్.టియు నాయకులు యలదండి బాబు, తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, సిఐటియు వైరా పట్టణ, రూరల్ కన్వీనర్లు అనుమోలు రామారావు, బాజోజి రమణ, మిషన్ భగీరథ కార్మిక యూనియన్ జిల్లా కార్యదర్శి పాపగంటి రాంబాబు, రిక్షా యూనియన్ నాయకులు నూకల వెంకటేశ్వరరావు, బాట్లింగ్ యూనియన్ నాయకులు మల్లు పట్టయ్య, రవి, ప్రజా సంఘాల నాయకులు షేక్.జమాల్ సాహెబ్, మల్లెంపాటి రామారావు, గుడిమెట్ల రజిత, మచ్చా మణి, పైడిపల్లి సాంబశివరావు, గుమ్మా నరసింహారావు, మాడపాటి మల్లికార్జునరావు, సంక్రాంతి నర్సయ్య, గుడిమెట్ల మోహన్ రావు, పారుపల్లి కృష్ణారావు, మల్లెంపాటి ప్రసాదరావు, విద్యార్థి, యువజన సంఘం నాయకులు కోట ప్రేమ్ కుమార్, షేక్ నాగుల్ పాషా, సంక్రాంతి పురుషోత్తం, మాడపాటి రామారావు, యనమద్ది రామకృష్ణ, తోట కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు వ్యాయామం నిత్యకృత్యంగా చేయాలి





**- సేవాభారతి ఆధ్వర్యంలో స్టేడియంలో సామూహిక సూర్య నమస్కార యజ్ఞం**
**- కార్యక్రమంలో పాల్గొన్న 10 పైగా పాఠశాలలు, 400 మంది పైగా విద్యార్థులు,**

**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం /ఫిబ్రవరి.16/ అక్షరం న్యూస్:** సేవాభారతి వివేకానంద యువ కేంద్రం, కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో రథసప్తమి సందర్భంగా ప్రకాశం స్టేడియం మైదానంలో శుక్రవారం ఉదయం విద్యార్థులు మరియు పట్టణ ప్రజల తో సామూహిక సూర్య నమస్కార యజ్ఞం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సేవాభారతి– కొత్తగూడెం అధ్యక్షులు సరంజన్ కుమార్ అగర్వాల్ , అధ్యక్షత వహించగా, సింగరేణి జనరల్ మేనేజరు పర్సనల్ ( వెల్ఫేర్ ) కె .బసవయ్య ముఖ్య అతిథిగా, ప్రముఖవైద్యులు డా. కృష్ణ చైతన్య విశిష్ట అతిథిగా సేవాభారతి ఖమ్మం విభాగ్ కోఆర్డినేటర్ రామచంద్ర రావు , ముఖ్యవక్తగా పాల్గొన్నారు. విద్యార్థులు మంచి నడవడిని, క్రమశిక్షణను అలవరచుకోవాలని సింగరేణి జనరల్ మేనేజరు పర్సనల్ ( వెల్ఫేర్ ) కె.బసవయ్య విద్యార్థులకు సూచించారు. మంచి ఆరోగ్యాన్ని సూర్యనమస్కారాల అభ్యాసం ద్వారా పొందాలని డా. కృష్ణచైతన్య పేర్కొన్నారు. ముఖ్య వక్తగా పాల్గొన్న రామచంద్రరావు ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రులకు ఒక చిన్న హీరో లాంటివాడని, మంచి పనులు చేసేవారిని హీరోలంటారని తెలియజేసారు. హీరోలు మంచి పనులు చేయాలంటే ఆరోగ్యాన్ని చక్కగా కాపాడుకోవాలని, ఆరోగ్యం చక్కగా ఉంటేనే ఏదైనా సాధించగలరని తెలియజేసారు. గురువైన నారద మహర్షి చెప్పిన రామనామాన్ని అభ్యాసం చేసి హంతకుడైన రత్నాకరుడనే వ్యక్తి వాల్మీకి మహర్షిగా మారాడని, లోకోత్తరమైన రామాయణాన్ని వ్రాసి లోకారాధ్యుడయ్యాడని, గురువైన రామకృష్ణ పరమహంస చెప్పిన ఒక మాటను అభ్యాసం చేసి నరేంద్రుడు వివేకానందుడై ఈ ప్రపంచంలోనే గొప్ప వ్యక్తిగా ఎందరికో ప్రేరణనిచ్చారని, తమ గురువు చెప్పిన విషయాలను మధనం చేసి అబ్దుల్ కలాం ప్రపంచంలోనే గొప్ప అంతరిక్ష శాస్త్రజ్ఞుడయ్యారని మీరు కూడా పాఠశాలలో మీ గురువులు, ఇంటిదగ్గర తల్లిదండ్రులు చెప్పిన విషయాలను చక్కగా అభ్యాసం చేసి మీ కుటుంబానికి, మీ పాఠశాలకు, ఈ దేశానికి మంచి పేరు తీసుకొని రావాలని చెప్పారు. దీనికోసం ఆరోగ్యాన్ని చక్కగా కాపాడుకోవాలని, వ్యాయామం నిత్యకృత్యంగా చేయాలని, సూర్యనమస్కారాల ద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని, సూర్యుని ద్వారానే సమస్త జీవరాసులకు ఆహారం లభిస్తుందని, వర్షాలు కురుస్తున్నాయని, మన ఆరోగ్యానికి కావలసిన డి–విటమిన్ వంటివి సూర్యకిరణాల ద్వారా సులభంగా లభిస్తున్నాయని, అందుకే సూర్యునికి నమస్కారం తెలియజేసి కృతజ్ఞుడిగా ఉండాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా పలువురు యోగ గురువులకు సత్కారం చేశారు. సేవా భారతి ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు గారి వందనసమర్పణతో కార్యక్రమం ముగిసింది.

సేవా భారతి వివేనానంద యువకేంద్రం, కొత్తగూడెం కార్యదర్శి పాతూరి పాండురంగ విఠల్ కార్యక్రమాన్ని నిర్వహించగా, 10 పైగా పాఠశాలల నుండి 400 మంది పైగా విద్యార్థులు, సేవా భారతి కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల హక్కుల సాధనకై తలపెట్టిన భారత్‌బంద్‌కు కార్మికులు సంఘీభావం



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి16/అక్షరం న్యూస్:** మండల పరిధిలో రైతుల హక్కుల సాధన కై తలపెట్టిన భారత్ బంద్ కు అయిజ మునిసిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ర్యాలీ సంఘీభావం. అనంతరం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పురపాలక సంఘం రైతు హక్కుల (మద్దతు ధర ) కొరకు సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మునిసిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఈ,యం,ఏ,డబ్ల్యూ,యు అయిజ తరుపున మునిసిపల్ కార్మికులు,హమాలీ కార్మికులు, మరియు ఆశా కార్యకర్తలు అయిజ మునిసిపాలిటీ పరిధిలో కర్నూల్ రోడ్ చౌరస్తా నుండి వ్యవసాయ మార్కెట్ యార్డ్ (గంజి ) వరకూ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ గా వెళ్లి రైతులకు సంఘీభావం తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నర్సింహులు ప్రస్తుతం కేంద్రం ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని కార్మికులు కర్షకులు ఏకమై రాబోయే ఎన్నికల లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ మహేంద్ర నాథ్ మాట్లాడుతూ ఈ దేశానికి అన్నం పెట్టె రైతన్నలను ఆదుకోకపోతే ఏ ప్రభుత్వం కు పుట్టగతులు ఉండవని వెంటనే కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరచి రైతు సంఘాల నాయకులతో చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కరించాలని లేని యడల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. అలాగే సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అందరూ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని మరియు వేతన నిర్ణయ కమిషన్ సూచన మేరకు కనీస వేతనం 26,000/- చెల్లించాలని డిమాండ్ చేశారు. మునిసిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ యం,ఈ,ఏ,డబ్ల్యూ, యు టౌన్ అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ కేంద్రం తీసుకుంటున్న కార్మిక చట్టాల రద్దు మరియు ప్రైవేటికరణ ను కూడా వెన్నక్కి తీసుకోవాలని అంబానీ ఆదానిలకు అన్ని ప్రభుత్వ ఆస్తులను కట్టబెట్టే ప్రయత్నం చేస్తే అన్ని కార్మిక కర్షక సంఘాలు ఏకమై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ప్రభుత్వం కు గట్టిగ బుద్ది చెబుతామని తెలిపారు. అలాగే అన్ని ప్రతిపక్ష పార్టీలు కూడా రైతులకు సంఘీభావం తెలిపాలని, రైతులు తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమం ను భగ్నం చేసేందుకు ఎన్నో కంచెలు ఏర్పాటు చేస్తున్నారని రైతులు ఏమైనా తీవ్రవాదులా లేక బంధీపోటులా అని నిలదీయడం జరిగింది. నిరంకుశంగా రైతులను విచక్షణ రహితంగా పోలీసులతో కొట్టిస్తున్నారని దేశానికి అన్నం పెట్టె రైతన్నను ఇబ్బందులకు గురి చేయరాదని తెలిపారు. కార్యక్రమం లో ప్రజా సంఘాల నాయకులు విజయభాస్కర్ రెడ్డి,వినోద్, యూనియన్ సభ్యులు ఈశ్వర్,శీను,ఆంజనేయులు,అడివన్నా,సుధాకర్,వి వెంకటేష్,వీరేష్,ప్రకాష్ రాకేష్, సురేందర్,శాంత కుమారి, మరియమ్మ,సుశీలమ్మ, మునిసిపల్ కార్మికులు,హమాలీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సహాకారం అందించిన ఉపాధ్యాయుడు శివ్ శంకర్



**మద్నూర్ /ఫిబ్రవరి 16(అక్షరం న్యూస్ -కామారెడ్డి ):** మద్నూర్ మండల కేంద్రంలోని సి . పి. యస్. పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న వాగ్మారె శివ్ శంకర్ విద్యార్థులకు ఉపయోగ పడే పరీక్ష ప్యాడ్లు, వాటర్ బాటిల్ లను పంపిణి చేశారు. శుక్రవారం రోజున పాఠశాలలో ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దంపతులు జ్యోతి వాగ్మారె, శివ్ శంకర్ పుట్టిన రోజు సందర్భంగా సామజిక సేవా దృక్పతంతో ఎండాకాలం ప్రారంభం తో విద్యార్థులకు అత్యవసరం అగు నీళ్ల బాటిల్ లను, అదే విధంగా విద్యార్థులకు పరీక్షలు బాగా రాసే విధంగా ఉపయోగ పడే పరీక్ష ప్యాడ్లను ఆయా వస్తువులను త్రి -బాషా సూత్రం లాగా ఆవరణ వాతావారణం కలిగినటువంటి తెలుగు మాద్యమం, మరాఠి మాద్యమం, ఉర్దూ మాద్యమం విద్యను అరిస్తునటువంటి చిన్న పిల్లల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, వాటర్ బాటిల్స్ పంపిణి చేశారు. విద్యార్థులకు ఉపాధ్యాయ దంపతులు జ్యోతి, శివ్ శంకర్ వాగ్మారె కు ప్రత్యక ధన్యవాదములు తెలుపుతూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సభ్యులు శివాజీ, దశరథ్, అంజూమ్, జినాథ్, నవీద్, పాల్గొన్నారు.

# సింగరేణి మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ చేసిన ముగ్గురి స్టూడెంట్స్‌పై సస్పెన్షన్ వేటు

- ర్యాగింగ్ కు పాల్పడితే చర్యలు తప్పవు..
- ర్యాగింగ్లు లేని సిమ్స్ కాలేజీ గా తీర్చిదిద్దుతా.
- సిమ్స్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ అడ్మిన్ డాక్టర్ హిమబిందు.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 16/అక్షరం న్యూస్:** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సింగరేణి యాజమాన్యం తోడ్పడుతూ తో సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ కాలేజ్ లో సోమవారం సీనియర్ స్టూడెంట్స్ ర్యాగింగ్ పేరుతో మరో స్టూడెంట్ పై ర్యాగింగ్ చేశారని తెలిసిన వెంటనే విచారణ జరిపి ముగ్గురు స్టూడెంట్ ను గుర్తించి వారిని కాలేజీ నుండి సస్పెండ్ చేసినట్లు సిమ్స్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ అడ్మిన్ డాక్టర్ హిమబిందు తెలిపారు.శుక్రవారం గోదావరిఖని సిమ్స్ మెడికల్ కాలేజీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ర్యాగింగ్ పై స్టూడెంట్స్కు అవగాహన కల్పించేందుకు సీనియర్లను జూనియర్ డాక్టర్ విద్యార్థిని విద్యార్థులను రామగుండం కమిషనరేట్ పోలీస్ కమిషనర్ ర్యాగింగ్ పై అవగాహన కల్పించారని అన్నారు.ర్యాగింగ్ కు పాల్పడితే ఎలాంటి చట్టాలు ఉన్నాయి శిక్ష ఎంత పడుతుంది స్టూడెంట్ లైఫ్ నాశనం కాకుండా చట్టాలపై అవగాహన కల్పించడంతో ర్యాగింగ్ చేయటానికి విద్యార్థులు వెనకడుగు వేస్తున్నారని ఆమె అన్నారు.రెండు



సంవత్సరాలుగా మెడికల్ కాలేజీలో స్టూడెంట్స్ చదువులు సజావుగా అన్ని పరికరాలతో మెడికల్ కాలేజీ భవనాలను పూర్తి చేసుకుంటూ సిటీ స్కాన్ ప్రారంభించుకొని సీనియర్స్ జూనియర్స్ డాక్టర్ల విద్యార్థులచే వెల్కమ్ పార్టీ ఫ్రెషర్స్ పార్టీలను సెలబ్రేషన్ చేసుకుంటూ వస్తున్న తరుణంలో ఇలాంటి ర్యాగింగ్ సంఘటన జరగడం బాధాకరమని ఇకముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా సింగరేణి మెడికల్ కాలేజీకి మంచి గుర్తింపు పేరు ప్రఖ్యాతలు వచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు.ర్యాగింగ్ కు పాల్పడ్డ ముగ్గురు స్టూడెంట్ లో సీనియర్ స్టూడెంట్ కు ఆరు నెలలు,మరో స్టూడెంట్ కు నాలుగు నెలలు,ఇంకో స్టూడెంట్ కు రెండు నెలల సస్పెంషన్ విధించినట్లు డాక్టర్ హిమబిందు అన్నారు. మెడికల్ కాలేజీలో ఫ్యాకల్టీ సీనియర్ ప్రొఫెషనల్ డాక్టర్లచే స్టూడెంట్స్కు ర్యాగింగ్ పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు హాస్టల్ వార్డెన్ కూడా స్టూడెంట్స్కు ర్యాగింగ్ కు పాల్పడకుండా ఉండాలని సూచిస్తున్నట్లు తెలిపారు.మార్చి నెలలో ఫ్రెషర్స్ స్టూడెంట్స్ తో వెల్కమ్ పార్టీ ఉంటుందని దాంతో అందరూ స్టూడెంట్స్ సోదర సోదరి భావంతో ర్యాగింగ్ లేకుండా కలిసి సెలబ్రేషన్స్ జరుపుకుంటారని ఆమె అన్నారు. ప్రెస్ కోఆర్డినేటర్గా డాక్టర్ ధంతే రాజు మెడికల్ కళాశాలలకు సంబంధించిన సమాచారాన్ని పాత్రికేయులకు కోఆర్డినేటర్ గా ఉంటాడని ఆమె తెలిపారు.

# కార్మికులు కర్షకులు పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి నశించాలి





**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 16 (అక్షరంన్యూస్):** కేంద్ర రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నివసిస్తూ నాలుగు లేబర్ కోడ్స్, విద్యుత్ బిల్లు రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలు వాటాలు అమ్మడం ప్రైవేట్ పరాం చేయడం ఆపాలని కాంట్రాక్టు విధానం రద్దుచేసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మిట్ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం శాఖలో ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్ని భర్తీ చేయాలనే డిమాండ్స్ తో దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు, రైతు సంఘాల పిలుపులో భాగంగా ఐక్య కార్యాచరణ కమిటీఆధ్వర్యంలో తల్లాడ పట్టణంలో భారత బంద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తల్లాడ పట్టణంలో 400 మంది కార్మికులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. బస్ స్టాండ్ సెంటర్ నందు రాస్తారోకో నిర్వహించారు. శుక్రవారం భారత్ బంద్ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాతా. భాస్కరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కే లాల్మియా, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మద్దోజు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ అసంఘటితరంగంలో కార్మికులను యూనివర్సల్ సోషల్ సెక్యూరిటీ స్కీమును ప్రవేశ పెట్టాలని. అంగన్వాడీ ఆశ మధ్యాహ్నం భోజనం ఐకెపి ఫీల్డ్ అసిస్టెంట్ కస్తూరిబా ఎన్నారై స్కీం వర్కర్లకు చట్టపరమైన కనీస వేతనం చెల్లించాలని. వారిని ప్రభుత్వం ఉద్యోగుల గుర్తించాలని. వారు డిమాండ్ చేశారు. రైతుల నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ రాజధాని లో రైతులు పోరాటం చేసి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి కేంద్ర ప్రభుత్వం నుండి తీసుకున్న హామీని ఇంతవరకు నెరవేర్చకుండా బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిరంకుశంగా వ్యవహరిస్తున్నాడని మాయ మాటలతో మళ్ళీ అధికారంలోకి రావాలని ఉద్దేశంతో ప్రజల్ని మోసిగించడానికి మరొకసారి ప్రయత్నం చేస్తున్నారని దీనిని ప్రజలు రైతులు అర్థం చేసుకొని బుద్ధి చెప్పాలని వారు పిలుపునిచ్చారు నోట్లు రద్దు జిఎస్టి అధిక ధరలు సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు కల్పించకపోవడం రైతులకు గిట్టుబాటు ధర కనిపించకపోవడం కేంద్ర ప్రభుత్వం యొక్క కార్మిక కర్షిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జరిగే సమ్మె భారత్ బందులో కార్మికులు కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొనారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సేలం సత్యనారాయణ రెడ్డి, సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు నల్లమోతు మోహన్ రావు, పులి వెంకట నరసయ్య, కళ్యాణపు కృష్ణయ్య, సత్తెనపల్లి నరేష్, రాసపోయిన సైదులు, ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీనివాసరావు, సిపిఐ మండల కార్యదర్శి రమేష్, సిఐటియు మండల అధ్యక్షుడు షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు, చిర్ర లింగయ్య, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు అంగన్వాడి యూనియన్ నాయకురాలు నాగమణి, హమాలి కార్మిక సంఘం నాయకులు డి రమణ, రామకృష్ణ, జి కృష్ణయ్య, డి. నర్సరావు డి. కృష్ణయ్య, ఏ నాగులు, జి నాగేశ్వరరావు, టీ రంగయ్య, జె హనుమంతరావు, పాల్గొన్నారు.

# భోగ్ బండార్ పోస్టర్ ను ఆవిష్కరించిన దయాకర్ రెడ్డి...

**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 16 (అక్షరంన్యూస్):** ఖమ్మం:ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్న గిరిజనుల వేడుక భోగ్ బండార్ కు సంబంధించిన పోస్టర్ ను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. క్యాంప్ ఆఫీస్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 19న వేడుకలు నిర్వహించనుండడం హర్షణీయమని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా హాజరై సంబరాలను ప్రారంభిస్తారని తెలిపారు. అంతా విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఏసీపి మడత రమేష్ ని కలిసిన ఏజిఎం లక్ష్మినారాయణ సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 16/అక్షరం న్యూస్:** గోదావరిఖని ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన మడత రమేష్ ని శుక్రవారం అర్.జి.1 ఏరియా ఏజీఎం లక్ష్మీనారాయణ,ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి నూతనంగా రామగుండం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా భాధ్యతలు చేపట్టిన మడత రమేష్ ని మర్యాద పూర్వకంగా కలవటం జరిగింది. వారికి స్వాగతం తెలుపుతూ వారికి పూల బోకే అందించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్స్పెక్టర్ ఉమేష్ ,చంద శ్రీనివాస్ ఉన్నారు.

## ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ పరీక్షలు ప్రశాంతత

**- ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి కల్పన**



**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి -16 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లాలో 58 కేంద్రాలలో ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి కల్పన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది నుండి ఇంటర్మీడియట్ స్థాయిలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ లో ప్రాక్టికల్స్ పరీక్ష విధానాన్ని ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. ప్రాక్టికల్స్ కు 20 మార్కులు జనరల్ విధ్యారులకి,10 మార్కులు వొకేషనల్ విద్యార్థులకు ఉంటాయి అని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ కేంద్రాల్లో శుక్రవారం జరిగిన ఈ పరీక్షలో 5213 విద్యార్థులకు గాను 4890 మంది విద్యార్థులు హాజరైనట్లు ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## సిఎస్సి పోస్టల్ డాక్ మిత్ర సేవా కేంద్రం ప్రారంభం



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి16 అక్షరం న్యూస్:** జిల్లాకేంద్రంలోని భూం నగరులో మాతృశ్రీ కామన్ సర్వీసు సెంటర్లో పోస్టల్ డాక్ మిత్ర సేవా కేంద్రాన్ని పోస్టల్ సూపరింటెండెంట్ పసునూరి ప్రభాకర్ శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎస్సి డాక్ మిత్ర కేంద్రం ద్వారా స్పీడ్ పోస్ట్ రిజిస్టర్ పోస్ట్ సేవలను పొందవచ్చునని తెలిపారు ప్రజలకు పోస్టల్ సేవలను మరింత సులభతరం చేయాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం చారిత్రక మార్పులు చేసిందని వివరించారు రాబోయే రోజుల్లో డాక్ మిత్ర కేంద్రాల ద్వారా మరిన్ని సేవలను వినియోగదారులకు చేరువ చేస్తామని అభిప్రాయం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పోస్టల్ ఇన్స్పెక్టర్ అరుకాల నరేష్ సిఎస్సి సిబ్బంది కంచి నాగరాజు విఎల్ఈ నగునూరి శ్రీనివాస్ కొక్కండ సందీప్ కరుణాకర్ సంధ్యా కీర్తన రేణుక అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఉదయసాహితి పెద్దపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా తడిగొప్పుల కుమారస్వామి, బాలసాని కొమురయ్య

**పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 16 అక్షరం న్యూస్: పెద్దపల్లి:** ఉదయసాహితి (సాహిత్య వికాస వేదిక) పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులుగా తడిగొప్పుల కుమారస్వామి, బాలసాని కొమురయ్య లను నియమించినట్లు సంస్థ రాష్ట్ర గౌరవాధ్యక్షులు దాస్యం సేనాధిపతి, రాష్ట్ర అధ్యక్షులు శ్రీదాస్యం లక్ష్మయ్య లు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయసాహితి (సాహిత్య వికాస వేదిక) గత నలభై సంవత్సరాలుగా సాహితీ రంగంలో అనేక కార్యక్రమాలు చేపట్టి వర్ధమాన రచయితలకు మార్గదర్శిగా నిలిచిందని. పుస్తకావిష్కరణలు, పుస్తకప్రచురణలు, పుస్తక ప్రదర్శనలు, గ్రంథాలయ వారోత్సవాలు, ఆత్మీయ సమ్మేళనాలు, వర్ధమాన రచయితల మహాసభలు , కవిసమ్మేళనాలు నిర్వహిస్తూ సాహితీ సృజన కారులను చైతన్య పరుస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించిందని తెలియజేశారు. ఉదయసాహితి సంస్థ రాష్ట్ర వ్యాప్త విస్తరణలో భాగంగా ఇటీవలే కరీంనగర్, వరంగల్, జగిత్యాల, జంటనగరాల శాఖ లతో పాటు తెలంగాణ రాష్ట్ర శాఖ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఆ క్రమంలో పెద్దపల్లి జిల్లా శాఖ ను ఏర్పాటు చేసినట్లు ఉదయసాహితి రాష్ట్ర గౌరవాధ్యక్షులు దాస్యం సేనాధిపతి, రాష్ట్ర అధ్యక్షులు శ్రీదాస్యం లక్ష్మయ్య తెలిపారు. ఈరోజు పెద్దపల్లి లో 2024-26 సంవత్సరాల కు గాను నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.





**ఉదయసాహితి, పెద్దపల్లి జిల్లా శాఖనూతన కార్యవర్గం**

సలహాదారులు: బుర్ర తిరుపతి (కాల్వశ్రీరాంపూర్) , గౌరవాధ్యక్షులు: డా. పుప్పాల చైతన్య (పెద్దపల్లి),అధ్యక్షులు: తడిగొప్పుల కుమారస్వామి ( కాల్వశ్రీరాంపూర్) ,ఉపాధ్యక్షులు:దామెరకుంట శంకరయ్య (పెద్దపల్లి) , మహర్షి మల్లయ్య (కమాన్ పూర్) , బొమ్మిదేని రాజేశ్వరి (పెద్దపల్లి) ,ప్రధాన కార్యదర్శి: బాలసాని కొమురయ్య (పెద్దపల్లి), హాయకార్యదర్శులు: గుండు రమణయ్య (జూలపల్లి), అనాసి జ్యోతి (పెద్దపల్లి) , మహిళా కార్యదర్శి: అనూశ్రీ గౌరోజు (గోదావరిఖని) , ప్రచార కార్యదర్శి:దార స్నేహలత (గోదావరిఖని) ,కోశాధికారి అవధానుల గీతారాణి (మంథని) , కార్యవర్గ సభ్యులు: మందల రవీందర్ రెడ్డి (ముత్తారం)
నూనె రాజేశం (రామగిరి) , మాచర్ల మల్లేశం (గోదావరిఖని) , వేముల వరలక్ష్మి (సుల్తానాబాద్), తిప్పర్తి రజిత (రామగిరి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## పోలీస్ కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి..



**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 16 (అక్షరంన్యూస్):** ఖమ్మం టౌన్ ఏసీపీగా భాధ్యతలు స్వీకరించిన ఎస్వీ. రమణమూర్తి..శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## నల్ల రిబ్బన్లు ధరించి విధులకు హాజరైన ఉపాధ్యాయులు



**ఖమ్మం /వైరా ఫిబ్రవరి 16 (అక్షరంన్యూస్):** సార్వత్రిక సమ్మె , గ్రామీణ భారత్ బంద్ కు మద్దతుగా టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా అనేక పాఠశాలల్లో ఉపాధ్యాయులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. మధ్యాహ్న భోజన విరామ సమయాలలో ఆయా పాఠశాలల వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ వైరా మండలం అధ్యక్షులు బి.శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ మాట్లాడుతూ రైతులపై నిర్బంధాన్ని ఆపాలని, తక్షణం వారితో చర్చలు జరిపి డిమాండ్స్ పరిష్కరించాలని, రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తూ చట్టం చేయాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, పెట్రోల్ ,డీజిల్ ఉత్పత్తులను జిఎస్టి పరిధిలోకి తీసుకురావాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని, కార్మిక హక్కులను పరిరక్షించాలని, విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని, విద్యుత్ చట్ట సవరణను ఉపసంహరించుకోవాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దుచేసి శాస్త్రీయ విలువలతో కూడిన లౌకిక విద్యా విధానాన్ని అమలు చేయాలని, ఆదాయ పన్ను స్లాబ్ లను సవరించాలని, పొదుపు మొత్తాలపై రాయితీ పరిమితిని పెంచాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేసి, టైం స్కేల్ మంజూరు చేయాలని, నూతన పెన్షన్ విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోల్లెనపాడు, రెబ్బవరం, ఖానాపురం, సిరిపురం, కొష్టాల పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కల్లూరు పోలీస్ స్టేషన్ సందర్శించిన పోలీస్ కమిషనర్..



**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 16 (అక్షరంన్యూస్):** ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ స్పష్టం చేశారు. శుక్రవారం కల్లూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ రికార్డులు తనిఖీ చేశారు. స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, పరిసరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతలు చాలా ముఖ్యమని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. చట్ట వ్యతిరేక కార్యక లాపాలపై నిఘా పెట్టాలని సూచించారు. సామజిక మాధ్యమాలలో వచ్చే వదంతులు, అసత్య ప్రచారాలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అలాగే డ్రగ్స్ నియంత్రించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ తరహా నేరాలు ఎక్కువ నమోదవుతున్నాయో వాటి నియంత్రణకై దృష్టి పెట్టాలన్నారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు ముమ్మరం చేయాలని, పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. కేసుల నమోదు విషయంలో తత్సారం చేయవద్దన్నారు. అదేవిధంగా విధి నిర్వహణలో రోల్ క్లారిటీ వుండాలని, అప్పగించిన భాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూ.. పోలీసు వ్యవస్థపై మరింత నమ్మకాన్ని పెంచాలన్నారు. కార్యక్రమంలో కల్లూరు ఏసీపీ రఘు పాల్గొన్నారు.

## హ్యాండ్ బాల్ లో రాష్ట్ర స్థాయికి ఎంకైనా కోమల్ల యువకుడు



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 16:** మండలంలోని కొమల్ల గ్రామానికి చెందిన తాళ్లపల్లి పృథ్వి హనుమకొండలోని జెఎన్ఎస్ స్టేడియంలో ఈనెల 12న నిర్వహించిన జిల్లా స్థాయి హాండ్ బాల్ పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పిఈ టి సత్రం హరి తెలిపారు. ఈ మేరకు ఈనెల 17, 18, 19, కరీంనగర్ లోని రేపర్తి లయోలా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో నిర్వహించే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలో పాల్గొంటారని ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన పృథ్వీరాజ్ ను గ్రామస్తులు శాలువాతో సత్కరించి అభినందించారు.

## సింగరేణికి కొత్త గనులు కేటాయించి సంస్థ ను కాపాడండి

- కోల్ సెక్రటరీ అమృత్ లాల్ మీనా కి ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ విజ్ఞప్తి.
- సింగరేణిని రక్షిస్తాం..భయపడాల్సిన పనిలేదు.
- కోల్ సెక్రెటరీ అమృత్ లాల్ మీనా.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 16/అక్షరం న్యూస్:** సింగరేణి సంస్థకు కొత్త గనులను కేటాయించి సంస్థను కాపాడాలని,తద్వారా దాదాపు 40 వేల మంది కార్మిక కుటుంబాలను రక్షించిన వారవుతారని,రాష్ట్ర దేశ అవసరాలకు కూడా తగినంత బొగ్గును ఉత్పత్తి చేసే అవకాశం ఏర్పడుతుందని ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి అమృత్ లాల్ మీనా ను కలిసివిజ్ఞప్తి చేశారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్లో అధికారిక సమావేశానికి విచ్చేసిన కోల్ సెక్రటరీ అమృత లాల్ మీనా ను ఆయన కలిసి విజ్ఞాపన పత్రం అందజేయడంతో పాటు కంపెనీ భవిష్యత్తుపై కొన్ని విజ్ఞప్తులు చేశారు. 2030 నాటికి సింగరేణి సంస్థలో పాత గనులు మూత పడి క్లిష్ట పరిస్థితులు ఏర్పడనున్నాయని,ఈ తరుణం లో కొత్త బ్లాకులను కేటాయించి 13 దశాబ్దాల చరిత్ర గల సింగరేణినీ కాపాడాలని విజ్ఞప్తి చేశారు.దేశ బొగ్గు అవసరాలు తీర్చడంలో సింగరేణి సంస్థ ఎప్పుడు ముందుంటుందని,థర్మల్ విద్యుత్,సోలార్ విద్యుత్తు రంగాల్లో కూడా ప్రవేశించిన సింగరేణి సంస్థ,దేశానికే ఆదర్శంగా ఉందన్నారు.ఇటువంటి సంస్థను కాపాడు కోవడం ద్వారా సింగరేణి ఆధారిత పరిశ్రమలు,ప్రజలు కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉందని ఆయన వివరించారు.దీనిపై కోల్ సెక్రెటరీ మాట్లాడుతూ సింగరేణి సంస్థను తప్పక రక్షిస్తామని,తగిన చర్యలు తీసుకుంటామని,ఆందోళన చెందాల్సిన అవసరం ఏమాత్రం లేదు అని హామీ ఇచ్చారు.దీనిపై జనక్ ప్రసాద్ కోల్ సెక్రెటరీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.సంస్థ చైర్మన్ మరియు ఎండి ఎన్.బలరాం సారథ్యంలో కంపెనీ బాగా పనిచేస్తుందని దీనిని మరింత బలోపేతం చేయడానికి చేయూత నివ్వాలని జనక్ ప్రసాద్ సూచించారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 16 (అక్షర న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు ఎం. సునీత తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16 నుండి 19 వరకు సూర్యాపేటలో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ పోటీలకు హన్మకొండ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పి.సునీల్ కుమార్ తెలిపారు. కబడ్డీ పోటీలకు ఎంపికైన వారిలో ఎండి. అఫ్రోజ్, ఓ.సాత్విక,వి. సౌజన్య ఉన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# సింగరేణి కొత్త గనులకు పూర్తి సహకారం







- కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి శ్రీ అమ్రిత్ లాల్ మీనా.
- బొగ్గు ఉత్పత్తి,రవాణాలో సింగరేణి పనితీరు భేష్.
- సింగరేణి పనితీరుపై సింగరేణి భవన్ లో ఉన్నతస్థాయి సమీక్ష.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 16/అక్షరం న్యూస్:** సింగరేణి సంస్థ పనితీరు సంతృప్తికరంగా ఉందని, సంస్థ అభివృద్ధి కోసం చేపట్టనున్న గనులకు పూర్తి సహకారం అందిస్తామని కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి అమ్రిత్ లాల్ మీనా హామీ ఇచ్చారు.ఈ ఏడాది నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్య సాధనలో ముందుండటంపై ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయన సంస్థ చైర్మన్ మరియు ఎండి ఎన్.బలరామ్,ఇతర డైరెక్టర్లతో కంపెనీ ప్రగతిపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. . ఈ సమీక్షలో సింగరేణి ప్రస్తుత పనితీరు భవిష్యత్తు ప్రణాళికలపై చైర్మన్ ఎన్.బలరామ్ వివరించారు. సింగరేణి ప్రాంతంలోని మూడు బొగ్గు బ్లాకుల కేటాయింపు పద్ధతిలో సింగరేణి సంస్థకే కేటాయించేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అలాగే రానున్న కాలంలో చేపట్టనున్న కొత్త గనులకు త్వరితగతిన అనుమతులు లభించేలా చూడాలన్నారు.దీనిపై కేంద్ర ప్రభుత్వ శాఖ కార్యదర్శి స్పందిస్తూ నిబంధనలకు లోబడి సింగరేణికి మేలు కలిగే విధంగా తగిన సహకారాన్ని అందిస్తామని సింగరేణి భవిష్యత్తుకు ఎటువంటి ఇబ్బందీ ఉండదని ఆయన హామీ ఇచ్చారు.అలాగే సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన సోలార్, థర్మల్ ప్రాజెక్టుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. సోలార్ రంగంలో చేపట్టే ప్రాజెక్టులపై కూలంకశంగా తెలుసుకున్నారు.సింగరేణి చేపట్టిన వ్యాపార విస్తరణ చర్యలైన థర్మల్, సోలార్, జియో థర్మల్, ఓబీ నుంచి ఇసుక ఉత్పత్తి, కమర్షియల్ ఇసుక తయారీ తదితర ప్రాజెక్టులపై అభినందనలు తెలిపారు.

ఈ సమావేశంలో కేంద్ర బొగ్గు శాఖ అదనపు కార్యదర్శి శ్రీమతి రూపేందర్ బ్రార్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీమతి సంతోష్, సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు(ఈ అండ్ ఎం),ఎన్ వి కె శ్రీనివాస్ (ఆపరేషన్స్ మరియు పర్సనల్),జి వెంకటేశ్వర్ రెడ్డి ( ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్),ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూమెంట్) జె.ఆల్విన్, జీఎం(కో ఆర్డినేషన్) ఎం.సురేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో భేటీ..

హైదరాబాద్ సింగరేణి భవన్ లో సమీక్షా సమావేశం అనంతరం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతకుమారిని బొగ్గు శాఖ కార్యదర్శి అమ్రిత్ లాల్ మీనా కలిసి పలు అంశాలపై చర్చించారు.ఆయన వెంట సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ కూడా ఉన్నారు.

# రామగుండం కార్పొరేషన్ నూతన కమిషనర్గా సిహెచ్ శ్రీకాంత్





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 16/అక్షరం న్యూస్:** రామగుండం నగర పాలక సంస్థ నూతన కమిషనర్ గా సిహెచ్ శ్రీకాంత్ శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లో పదవి భాధ్యతలు స్వీకరించారు.

అనంతరం కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ గోదావరిఖని సమ్మక్క జాతర పనుల పురోగతి పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నుండి సౌకర్యాలు అన్ని మెరుగుపరచాలని ఆయన సిబ్బందిని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# బందుకు మద్దతుగా ఎన్టిపిసి లేబర్ గేటు వద్ద జేఏసీ నిరసన



**జ్యోతి నగర్ ఫిబ్రవరి 16 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** దేశంలోని అసంఘటిత రంగ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేలు నిర్ణయించి అమలు చేయాలని ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కేంద్ర కార్మిక సంఘాల జాతీయ సమ్మె పిలుపులో భాగంగా శుక్రవారం ఎన్టిపిసి ప్రాజెక్టు గేట్ 2 వద్ద జేఏసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉదయం షిఫ్టు కార్మికులు గంటన్నర పాటు, జనరల్ షిఫ్ట్ కార్మికులు గంటన్నర పాటు నల్ల బ్యాడ్జీలు ధరించి,ప్రాజెక్టు గేట్ ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అసంఘటిత రంగ కార్మికులకు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి కనీస వేతనాలను సవరించాలని, కానీ గత 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కసారి కూడా కనీస వేతనాలు పెంచకుండా కార్మికలోకానికి ద్రోహం చేసిందని, జీవో నెంబర్ 22 డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇచ్చి గెజిట్ చేయకుండా తొక్కి పెట్టారని, హైకోర్టు తీర్పును కూడా ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని ఆరోపించారు. నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గతంలో పెండింగ్లో ఉన్న 73 జీవోలను సవరించినట్లు చూపి,పాత వేతనాన్ని నిర్ణయిస్తూ జీవోలు విడుదల చేసి తెలంగాణలోని కోటి మంది కార్మికులకు ప్రభుత్వం ద్రోహం చేసిందని ఆరోపించారు. జీవో నంబర్లు మార్చి కొత్త సీసాలో పాత సార చందంగా ఈ ప్రభుత్వం వ్యవహరించిన తీరు చాలా దుర్మార్గమైన చర్య అని, వెంటనే కనీస వేతనం 26,000 నిర్ణయించి జీవో విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం కూడా కనీస వేతన జీవో కాలపరిమితి ముగిసినప్పటికీ జీవోలను సవరించకుండా కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నాయని,ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణి విడనాడి వెంటనే కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిఐటియు నాంసాని శంకర్, దండ రాఘవరెడ్డి,ఐఎఫ్టియు చిలుక శంకర్,బుచ్చన్న, నాగభూషణం, బీఆర్టీయు ఈ భూమయ్య, చింతల సత్యం, టిఎన్టియుసి ఏ శ్రీనివాస్, గోదావరి యూనియన్ ఆర్ రాజ మల్లయ్య, ఏఐటియుసి ఎం శంకర్, ఆర్ లక్ష్మణ్, ఐఎన్టియుసి బి చందర్, జమీల్ పాల్గొన్నారు.

# సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 16/ అక్షరం న్యూస్ :** సీఐటియు గండిపేట్ మండల కమిటీ ఆధ్వర్యంలో నార్సింగి మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్ యూనియన్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, మైపాల్ యాదవ్, హైమద్, దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ జిల్లా ఉపాధ్యక్షులు రుద్ర కుమార్ హాజరయ్యారు. ఈ సందరంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలు మతోన్మాద దోరణాలు కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించేందుకు బీజేపీ ప్రభుత్వం అంగీకరించట్లేదు కోట్లాదిమంది కార్మికులు వర్తించే ఈఎస్ఐ పిఎఫ్ పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ పరం చేస్తుంది ప్రమాదంలో మరణిస్తున్న వారికి రూ.25 లక్షల ఇన్సూరెన్స్ ప్రవేశపెట్టాలన్నారు. దహన సంస్కారాలకు రూ.30 వేలు ఇవ్వాలన్నారు. ఆదివారం, పండుగ సెలవులు ఎనిమిది 8 గంటల పని దినాన్ని అమలు చేయాలన్నారు. మున్సిపల్ వర్కర్స్ అంగన్వాడీలు ఆశా వర్కర్స్ కి మొదటి ప్రాధాన్యత ఇచ్చి డబల్ బెడ్ రూం ఇండ్లు, ఇళ్ల స్థలాలు వర్తింపచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గండిపేట్ మండల కన్వీనర్ దప్పు ప్రవీణ్ కుమార్, గండిపేట్ మండల కమిటీ సభ్యుడు ఎం అశోక్, బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్ యూనియన్ అధ్యక్షులు యాదగిరి, సురేష్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు సుధారాణి, జ్యోతి ఆశ వర్కర్ అధ్యక్షురాలు లత, అరుణ, అప్పా చౌరస్తా ట్రాన్స్పోర్ట్ యూనియన్ సభ్యులు సునీల్ చారి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా ఐఎన్టీయూసీ మల్టిపుల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన

**జ్యోతి నగర్ ఫిబ్రవరి16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం గోదావరిఖనిలో తెలంగాణ మల్టిపుల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పూసాల తిరుపతి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 16వ తేదీన జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ లో కాంట్రాక్టు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన అన్నారు కాంట్రాక్టు కార్మికులకు రూ ,26 వేలు ఇల్లించాలని 2021 లో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఐదు కనీస వేతనాల జీవోలను వెంటనే గెజిట్ చేసి అమలు చేయాలని కాంట్రాక్టు కార్మికులకు లాభాల్లో వాటా ఇవ్వాలని కాంట్రాక్టు కార్మికులకు జీవో నెం 22 ప్రకారం వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం కార్మిక రంగాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని దేశంలో నల్ల చట్టాలను అమలు చేస్తుందని దేశంలోని వ్యవసాయ రంగానికి వ్యవసాయ కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నదని ఆయన అన్నారు రానున్న ఎన్నికల్లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి



కార్మికులు ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు ఈ నిరసన కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి సీనియర్ నాయకులు జున్నుతుల సమ్మిరెడ్డి సలీం మహిళా నాయకురాలు పోరండ్ల శారద కార్మికులు టి శ్రీనివాస్ సూరిబాబు విజయ రత్నాకర్ తమ్మయ్య లక్ష్మీ రాజేశ్వరి స్వరూప వెంకటేష్ చంద్రయ్య సమ్మయ్య శ్రీనివాస్ తదితరులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు .

# నల్ల చట్టాలను రద్దు చేయాలని గనులు, డిపార్ట్మెంట్లు లలో కార్మికులకు నల్ల బ్యాడ్జీలు పెట్టి నిరసన వ్యక్తం చేసిన గుర్తింపు సంఘం ఏఐటీయుసి


**- సింగరేణిలో సమ్మె పై జేఏసీ విచ్ఛిన్నానికి పాల్పడ్డ సి.ఐ.టి.యు**

**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ ఫిబ్రవరి 16/ అక్షరం న్యూస్:** దేశంలో కార్మిక వర్గ సంక్షేమం కోసం ఏర్పాటు చేసుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలు గా మార్చి కార్మికుల పై, రైతుల పై పెను భారం మోపిందని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సింగరేణి వ్యాప్తంగా గుర్తింపు సంఘం ఏఐటీయుసి కార్మికుల కు నల్ల బ్యాడ్జీలు పెట్టి నిరసన వ్యక్తం చేయడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పేర్కొన్నారు. శుక్రవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని అన్ని గనులు, డిపార్ట్మెంట్లు లలో జరిగిన నిరసన కార్యక్రమం అనంతరం వారు గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో గుర్తింపు సంఘం గా కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు 12 డిమాండ్ లతో కూడిన సమ్మె నోటీసు ను అందజేయడం జరిగిందని వారు తెలిపారు. సింగరేణి లో గుర్తింపు సంఘం ఏఐటీయుసి ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయుసి తో జాతీయ సమ్మె గురించి సిఐటియు నాయకులు సంప్రదించకుండా సమ్మెకు జాతీయ సంఘాలు మద్దతని వారిని సంప్రదించకుండా సమ్మె చేయాలని ఏకపక్షంగా గనుల పై గేట్ మీటింగ్ లు, ప్రెస్ మీట్ లు, సోషల్ మీడియా పోస్టింగ్స్ పెడుతూ కార్మిక వర్గ ఐక్యతను దెబ్బతీస్తూ ఏకపక్షంగా వ్యవహరిస్తున్న సిఐటియు విధానాన్ని వ్యతిరేకిస్తున్నామని వారన్నారు . సిఐటియు జేఏసీ విచ్ఛిన్నానికి పాల్పడిందని వారు ఆరోపించారు. గుర్తింపు సంఘం





ఏఐటీయుసి యాజమాన్యం తో లాలూచీ పడి సింగరేణి లో సమ్మె చేయడం లేదని సిఐటియు నాయకులు చెప్పడాన్ని ఏఐటియుసి తీవ్రంగా ఖండిస్తుందని వారు తెలిపారు. కార్మిక వర్గ ఐక్యతను దెబ్బతీస్తూ సమ్మె కు మద్దతు అంటూ సిఐటియు నాయకులు జాతీయ సంఘాలను సంప్రదించకుండా ఒంటెత్తు పోకడలతో గనులు, డిపార్ట్మెంట్లు లలో గేట్ మీటింగ్ లు, ప్రెస్ మీట్ లలో, సోషల్ మీడియా లో ఏఐటియుసి పై ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. సిఐటియు నాయకులు యాజమాన్యం వద్ద సమ్మె చేయమని, కార్మికుల వద్ద సమ్మె చేయాలని చెప్పడాన్ని వారు ఖండించారు. కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వైఖరికి నిరసనగా సింగరేణి వ్యాప్తంగా కార్మికుల కు నల్ల బ్యాడ్జీలు పెట్టి నిరసన వ్యక్తం చేయడం జరిగిందని వారు తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు మాదన మహేష్, మిట్ట శంకర్, సాయన్న, మానాల శ్రీనివాస్, పర్లపెల్లి రామస్వామి, నాగేందర్, ప్రభుదాస్, బండి మల్లేశ్, బి.సమ్మయ్య, బలుసు రవి, నాయిని శంకర్, కారంపూడి వెంకన్న, గొడిశల నరేశ్, ఉప్పులేటి తిరుపతి, దేవేందర్ రెడ్డి, జగదీష్, నగేష్, కనకయ్య, జగన్, జైపాల్ రెడ్డి, బండారి శ్రీనివాస్, రవిందర్ రెడ్డి, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# శంకుస్థాపనకే పరిమితమైన రిజిస్ట్రేషన్ ఆఫీసు..!







**- అద్దె భవనంలో రిజిస్ట్రేషన్ పనులు**
**- తుప్పుపట్టిన పిల్లర్లు..చెట్ల పొదల్లో కనుమరుగు..**

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 16 (అక్షరం న్యూస్):** రిజిస్ట్రేషన్ కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేసి ఏండ్లు గడుస్తున్నా నిర్మాణం మాత్రం మరిచారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల జాయింట్ సబ్ రిజిస్టర్ కార్యాలయ భవనం నిర్మాణానికి నోచుకోక శంకుస్థాపనకే పరిమితమైంది. ఏండ్లు గడుస్తున్న భవన నిర్మాణాన్ని ఇనుప పిల్లర్లు నిలబెట్టి వదిలేశారు. అది ఇప్పుడు చెట్లపొదల్లో కనిపించకుండా పోతుంది. గత ప్రభుత్వ హయాంలో 2016 జనవరిలో అప్పటి పార్లమెంట్ సభ్యుడు వినోద్ కుమార్, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ చేతుల మీదుగా రిజిస్ట్రేషన్ కార్యాలయ శంకుస్థాపన జరిగినట్లు శిలాఫలకంపై ఉంది. కార్యాలయ నిర్మాణ అంచనా విలువ రూ.63 లక్షల వ్యయంతో నిర్మాణ పనులు చేపట్టారు. కానీ నిర్మాణ పనులు కేవలం పిల్లర్ల స్థాయిలో నిలిచిపోయిన పరిస్థితి. గత పాలకుల నిర్లక్ష్యంతో రిజిస్ట్రేషన్ కార్యాలయం నిర్మాణానికి నోచుకోలేదని పలువురు ఆరోపిస్తున్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం నేటికి అద్దె భవనంలోనే కొనసాగుతుంది. పేరుకే శంకుస్థాపనలు చేసి, నిర్మాణాలను గాలికి వదిలేసారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భీమదేవరపల్లి మండలంలో అన్ని శాఖల ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ఉన్నాయి. కానీ రిజిస్ట్రేషన్ కార్యాలయం మాత్రం అద్దె భవనంలోనే కొనసాగుతూ వస్తుంది. అధికార కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ రిజిస్ట్రేషన్ కార్యాలయ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# భోగ్ బండార్ పోస్టర్ ను ఆవిష్కరించిన తుంబూరు దయాకర్ రెడ్డి

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 16 / అక్షరం న్యూస్ :** ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్న గిరిజనుల వేడుక భోగ్ బండార్ కు సంబంధించిన పోస్టర్ ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. క్యాంప్ ఆఫీస్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 19న వేడుకలు నిర్వహించనుండడం హర్షణీయమని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా హాజరై సంబరాలను ప్రారంభిస్తారని తెలిపారు. అంతా విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టిపిసి ఎస్ఐగా ఉదయ్ కిరణ్ బాధ్యతల స్వీకరణ




**జ్యోతి నగర్ ఫిబ్రవరి 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్టిపిసి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా నియమితులైన టీ ఉదయ్ కిరణ్ శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో పదవి బాధ్యతలు స్వీకరించారు ఇప్పటివరకు ట్రాఫిక్ లో ఎస్సైగా పనిచేసిన ఉదయ్ కిరణ్ ఎన్టిపిసి పోలీస్ స్టేషన్ ఎస్ఐ బదిలీ అయ్యారు ఈ మేరకు ఆయన రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ కు రిపోర్ట్ చేశారు. కాగా ఇప్పటివరకు ఎస్సైగా పనిచేసిన బి జీవన్ పోలీస్ కమిషనరేట్ కు వి వేకెన్సీ రిజర్వుగా నియమితులయ్యారు. కాగా ఎస్ఐ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ శాంతిభద్రతలు కాపాడడానికి ప్రజలంతా సహకరించాలని కోరారు .

## త్యాగరాయ గానసభలో 'రాజా'కు సన్మానం




**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ ఫిబ్రవరి 16/ అక్షరం న్యూస్:** ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ హైదరాబాద్ శ్రీ త్యాగరాయ గానసభలోని కళా లలిత కళావేదికలో గురువారం రాత్రి నిర్వహించిన వినోదాల విందు-కామెడీ షో లో గోదావరిఖనికి చెందిన ప్రముఖ హాస్య కళాకారుడు 'మేజిక్ రాజా'ను క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంవి సుబ్రహ్మణ్యం, సినీ, టివి నటులు బుగత సత్యనారాయణ, విద్యాసాగర్ ఆత్మీయంగా సన్మానించి, అభినందించారు. అంతకుముందు సుబ్రహ్మణ్యంతో కలిసి 'రాజా' ప్రదర్శించిన పశువుల కాపరి, ఇంటర్వ్యూ, అ.ఆ.హా కామెడీ స్కిట్స్ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించాయి. అలాగే జెయల్ నరసింహం, కామేశ్వరరావు హాస్య ప్రసంగాలు, కాపర్తి నరేష్, కోకిల వేణుగోపాల్ మిమిక్రీ జుగల్ బందీ, ఆర్వీ రమణ, మూర్తి, జెన్ని, మల్లాది భాస్కర్, నిట్టల శ్రీరామమూర్తి, చలపతి, శారద, జ్యోతి, కృష్ణారావు ప్రదర్శించిన అద్దె ఇల్లు, ఆర్టీసి బస్సు, పేకాట రాదు, రాయడు-రాస్తాడు, బెంగుళూరు బావమరుదులు, గోడలో బుర్ర దూరింది, రాసేయండి స్కిట్లు ప్రేక్షకులను నవ్వులతో ముంచెత్తగా అతిధులు కళాకారులను అభినందించి, శాలువాలతో సత్కరించారు.

## దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా ఎన్టిపిసి గుర్తింపు యూనియన్ ఐఎన్టియుసి నల్లబ్యాడ్జీల నిరసన



**జ్యోతి నగర్ ఫిబ్రవరి 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్.** దేశవ్యాప్త పారిశ్రామిక సమ్మెకు మద్దతుగా ఎన్టిపిసి లో గుర్తింపు యూనియన్ గా ఉన్న ఐఎన్టియుసి అనుబంధ ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం నంబర్ వన్ గేట్ వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చే చట్టాలను రద్దు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో గుర్తిం యూనియన్ జనరల్ సెక్రెటరీ బండారి కనకయ్య కందుల స్వామి ఆరేపల్లి రాజేశ్వర్ సంధినేని గోపాలరావు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదు : నూతన ఏసీపీ లక్ష్మీనారాయణ




**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 16/ అక్షరం న్యూస్ :** నార్సింగి ఏసీపీగా పనిచేస్తున్న లక్ష్మీనారాయణ రాజేంద్రనగర్ కు బదిలీపై వచ్చారు. శుక్రవారం ఈ మేరకు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో ప్రజలు, నాయకులు సహకరించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ప్రజలు సమాచారం ఇవ్వాలని సూచించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. రౌడీ షీటర్ల పై గట్టి నిఘా వేస్తామన్నారు. శాంతి భద్రతల విషయంలో ఎవరైనా విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## సుజాతనగర్ ఎస్.ఐ గా బాధ్యతలు స్వీకరించిన జుబేదా బేగం



**భద్రాద్రి జిల్లా/ సుజాతనగర్ /ఫిబ్రవరి.16/ అక్షరం న్యూస్:** 2020 సంవత్సరం బ్యాచ్ కు చెందిన ఎస్.ఐ జుబేదా బేగం కొత్తగూడెం 2వ పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నివహించి అనంతరం బదిలీపై సుజాతనగర్ ఎస్.ఐ గా జుబేదా బేగం బాధ్యతలు స్వీకరించారు. మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన ఎస్.ఐ జుబేదా బేగం, చిన్ననాటి నుండి ఎంతో కష్టపడి చదివి తనకంటూ సమాజంలో ఒక బాధ్యత కలిగిన ఉద్యోగం కావాలని అహర్నిశలు కష్టపడి లింగ బేధాలు చూపెడుతున్న ఈ సమాజంలో ఎదురెల్లి ఎస్సై ఉద్యోగాన్ని సాధించారు. 2020 సంవత్సరం ఎస్సై బ్యాచ్ లో రాష్ట్రంలోనే టాప్ 10 స్థానం సాధించి. ఇల్లందు,మణుగూరు స్టేషన్లో ట్రైనింగ్ పూర్తి చేసుకొని కొత్తగూడెం లోని రామవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో మొదటి పోస్టింగ్ పొందారు. 22 నెలల సుదీర్ఘ కాలం అక్కడ అనేక కేసులు చాకచక్యంగా పరిష్కరించారు. అదేవిధంగా ప్రజలతో మమేకమై ప్రజలు పోలీసులను చూసి భయపడకూడదని వారి సమస్యలు నిర్భయంగా ముందుకొచ్చి చెప్పే విధంగా టూ టౌన్ పరిధిలోని ప్రజలతో మమేకమయ్యారు,ల్. ఒకవైపు ఉద్యోగ బాధ్యతలు మరోవైపు మానవత్వాన్ని చాటుతూ తనకంటూ ఒక ప్రత్యేకమైన మార్క్ వేసుకున్నారు. ఈ క్రమంలో సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ గా బాధ్యతలు అప్పగించడం పట్ల టూ టౌన్ పరిధి ప్రజలు మరియు సుజాతనగర్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పొంగులేటి వివాహ పత్రికలను అధికారులకు అందించిన కాంగ్రెస్ నాయకులు..



**ఖమ్మం /తల్లాడ ఫిబ్రవరి 16 (అక్షరంన్యూస్):** రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కుమారుని వివాహ వేడుక ఆహ్వాన పత్రికలను కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు శుక్రవారం మండల అధికారులకు అందించారు. ఈ సందర్భంగా తల్లాడ ఎస్సై బి కొండలరావు, తహసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో తో పాటు పలువురు అధికారులకు అందించారు. ఈ నెల 18వ తేదీన కల్లూరు మండలం నారాయణపురం గ్రామంలో రిసెప్షన్ కార్యక్రమం నేపథ్యంలో మండల అధికారులకు మంత్రి ఆదేశాల మేరకు పంపించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు ఉన్నారు.

## గాయపడిన గీత కార్మికులను పరామర్శించిన టికేజీకేఎస్ నాయకులు...



**బచ్చన్నపేట/ఫిబ్రవరి16/అక్షరం న్యూస్:** తాటి చెట్టు పై నుండి ప్రమాదవశాత్తు కిందపడి గాయపడిన వారిని తెలంగాణ కల్లు గీతకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య , జిల్లా కమిటీ సభ్యులు బండపల్లి శంకరయ్య, బైరగొని వెంకటయ్య, బొమ్మెన రాజయ్యలు పరామర్శించారు. బచ్చన్నపేట మండలంలోని బసిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన పంజాల అంజయ్య, రామ చంద్రపూర్ గ్రామానికి చెందిన నర్మెట కిషన్, నాగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన పాండవుల వెంకటేష్ లు ఇటీవలే తాటిచెట్టు ప్రమాదానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న జిల్లా, మండల నాయకులు వారి వద్దకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ... రోజు రోజుకు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రమాదాలు నివారణకు సేఫ్టీ మోకులు అందించాలని, వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సాయం కింద ఎక్స్ గ్రేయా నెలరోజుల లోపే వారి కుటుంబాలకు అందజేయాలని కోరారు. తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు యాదండ్ల పరంధామ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పోతుగంటి కృష్ణమూర్తి, సోషల్ మీడియా కన్వీనర్ పోతుల ఆంజనేయులు, టిసిఎస్ అధ్యక్షులు బాలగోని కనకయ్య, గొల్లపల్లి రవి, పాండవుల కిష్టయ్య, గొల్లపల్లి యాదగిరి, నాసగొని,దయాకర్, నర్మెట కనకయ్య, నేరెళ్ల రమేష్ , ఉత్కం బిక్షపతి, పంజాల కరుణాకర్, పంజాల రాజు, బైరి శ్రీహరి, పోతుగంటి తిరుపతి , పోతుగంటి సత్యం, ఉత్కం నరసింహులు, నాసగోని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సేవలందించడంలో వైరా లయన్స్ క్లబ్ ముందంజ..

**- వైరా క్లబ్ అధ్యక్షులు ఉపేంద్ర రావు**




**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 16 (అక్షరంన్యూస్):** దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా వెనుకబడిన వారికి వారి యొక్క అవసరాలకు అనుగుణంగా లయన్స్ క్లబ్ వైరా వివిధ రకాలైన సేవలు అందించడం లో ముందుంటుందని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. తాటిపూడి గ్రామం నందు ఎస్సీ కాలనీ లో నివాసముంటు ప్రైవేటు ఉద్యోగిగా జీవనం సాగిస్తున్న కాంపల్లి రాములుకు నెల రోజుల క్రితం పక్షవాతమునకు గురైన నాటినుండి ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంతో లయన్స్ క్లబ్ వైరా వారిని సంప్రదించగా వారికి అవసరమైన నిత్యవసర సరుకులను రథసప్తమి పండుగ పురస్కరించుకొని కొణతాలపల్లి వేణు రజినీ ఆర్థిక సహకారంతో అందజేస్తూ ఆయన మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో మీల్స్ అండ్ విల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, కట్ల సురేష్, తాడికొండ రాము, పెనుగొండ రిషి వర్ష, తాటిపూడి గ్రామస్తులు తాత నిర్మల, జవ్వాజి నగేష్, పిడియాల వినోద్, కాంపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి..

**- జిల్లా కలెక్టర్ గౌతమ్**



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 16 (అక్షరంన్యూస్):** ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలను పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి సందర్శించి, రాబోయే పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్, స్ట్రాంగ్ రూంలు, రిషిప్షన్ కేంద్ర ఏర్పాట్లపై క్షేత్ర పరిశీలనలు చేశారు. భద్రతా, పార్కింగ్ ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం అధికారులతో కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్ లో సమావేశం ఏర్పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఎండాకాలం దృష్ట్యా విద్యుత్ ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వాడిన ఫెన్సింగ్ ను తిరిగి ఉపయోగించాలన్నారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లు, పోస్టల్ బ్యాలెట్ లకు గదులు సిద్ధం చేయాలన్నారు. 25 అగ్నిమాపక పరికరాలు ఇప్పటికి ఇక్కడే ఉన్నట్లు, అదనంగా కావాల్సిన వాటిఏర్పాటు, స్ట్రాంగ్ రూమ్ లకు అలారం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రిషిప్షన్ కేంద్రాల బాధ్యుల ఉత్తర్వులు సిద్ధం చేయాలన్నారు.







# సబ్జెక్టు, సామాజిక స్థితిగతులపై సెమినార్ విజయవంతం..

**- సెమినార్.. విద్యార్థినుల జ్ఞానాన్ని పెంపొందించును..**
**- జూమ్ మీటింగ్ ద్వారా కళాశాల వారిని అభినందించిన...**
**- తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలల జాయింట్ సెక్రెటరీ డాక్టర్ జి. నిరూప**




**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 16 (అక్షరంన్యూస్):** గత రెండు రోజులుగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మం నందు సబ్జెక్టు, సామాజిక స్థితిగతులు తదితర అంశాలపై వివిధ యూనివర్సిటీల నుండి వచ్చిన ప్రొఫెసర్స్ ద్వారా విద్యార్థినులకు సబ్జెక్ట్ ప్రజెంటేషన్ తో పాటు సామాజిక విలువలు, ఉన్నత చదువులు, ఉద్యోగ, ఆర్థిక స్థితిగతులకు దోహదపడే విధంగా సెమినార్స్ నిర్వహించినందుకు గానూ గురుకుల డిగ్రీ కళాశాల వారిని అభినందిస్తున్నట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలల జాయింట్ సెక్రెటరీ డాక్టర్ జి. నిరూప పేర్కొన్నారు. గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో.. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బోయిన ఝాన్సీరాణి అధ్యక్షతన గురు, శుక్రవారాల్లో నిర్వహించిన రెండు రోజుల సెమినార్ విజయవంతంగా ముగిసింది. రెండవ రోజు శుక్రవారం జరిగిన సెమినార్లో నేషనల్ సంస్కృతి యూనివర్సిటీ తిరుపతి నుండి డాక్టర్ ఎ. చందూలాల్ 'ప్రాపగేషన్ వేవ్స్', ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ ఖమ్మం నుండి డాక్టర్ వి. సాంబశివరావు ఇంట్రడక్షన్ ఆఫ్ ఫిక్స్ పాయింట్ తీరం', కాకతీయ యూనివర్సిటీ స్టాటిస్టిక్స్ డిపార్ట్మెంట్ నుండి డాక్టర్ జె. శ్రీనివాస్ స్టాటిస్టిక్స్ చదవడం వల్ల విద్యార్థులకు కలిగే ప్రయోజనాలు, ఉద్యోగ అవకాశాల గురించి మంచి ప్రజెంటేషన్ చేశారు. ఇలా రిజిస్ట్రేషన్ చేసుకున్న అధ్యాపకులు, విద్యార్థులు పేపర్ ప్రజెంటేషన్ చేశారు. గురుకుల డిగ్రీ కళాశాలల ఓ.ఎస్.డి డాక్టర్ ఆర్. యశోలత విచ్చేసి ఇంత మంచి నేషనల్ సెమినార్స్ ను కళాశాల వారు పట్టుదలతో నిర్వహించడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని, ఇలాంటి కార్యక్రమాలు ముసు ముందు మరెన్నో నిర్వహించాలని సెమినార్స్ డైరెక్టర్ కె. కల్పన, కన్వీనర్ డాక్టర్ జె. మంజుల, వైస్ ప్రిన్సిపాల్ జె. శ్రీలక్ష్మి, అధ్యాపక బృందాన్ని, విద్యార్థినులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అరుణ, రాధిక, దారిక గుప్త, సునీత, అమీనా, వీరలక్ష్మి, ఉషారాణి, రజిత, లీల, రేఖ, నిర్మలదీప, శాంతి, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇద్దరి అందలకు చూపులును ప్రసాదించిన నేత్రదాత వెంకట్ రెడ్డికి వందనం

**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 16(అక్షరం న్యూస్):** తాను చనిపోతూ ఇద్దరి అందులకు చూపును ప్రసాదించిన ఇందుర్తి గ్రామానికి చెందిన పరిపాటి వెంకటరెడ్డి 11వ సందర్భంగా వారి స్వగృహంలో సదా ఆశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సంస్మరణ సభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి . ,సదాశయఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ మరియు జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ముఖ్య అతిథులుగా వచ్చారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. ముఖ్యంగా చాలామందికి ఒక అపోవా ఉందని నేత్రాలను తీసుకుపోయే క్రమంలో అదేమో ఇబ్బంది కలుగుతుందని చాలామంది భయభ్రాంతులకు గురవుతున్నారు కానీ అలాంటిది ఏమీ ఉండదని కంటిమీద ఉన్న చిన్న పొర మాత్రమే తీసుకువెళ్తామని దానిద్వారా ఇద్దరి అందులకు సూపులను ప్రసాదించవచ్చని అన్నారు అదేవిధంగా మానవ శరీరం చాలా విలువైనదని అది తెలియక మనం మంటల్లో కాల్చడం గాని మట్టిలో సమాధి చేయడం గాని జరుగుతా ఉందని చనిపోయిన మానవ శరీరం నుండి అవయవాలు ఎందరో ప్రాణ దీక్ష పెడతాయని అదే విధంగా మృతి చెందిన తర్వాత నేత్రదానం చేయడం వల్ల ఒక ఇద్దరి అందులకు చూపులు ప్రసాదించిన వారం అయితామని ప్రజలంతా చైతన్యవంతులై ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి మాకు అవకాశం కల్పించాలని ఎప్పటికీ సదా అందుబాటులో మా కుటుంబ సభ్యులు ఉంటారని తప్పకుండా ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు




అదేవిధంగా నేత్రదాత కుటుంబ సభ్యులకు అందజేశారు కార్యక్రమంలో సదా ఆశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి శ్రవణ్ కుమార్ డాక్టర్ భీష్మ చారి ఖ్యాతం మల్లేష్ అల్లం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో ట్రాఫిక్ సమస్యను పరిష్కారానికి చొరవ చూపాలి

**- సోషల్ వర్క్ అసోసియేషన్ ఆఫ్ బీజెయంసీ అధ్యక్షులు నదీమ్, ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 16/ అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ చౌరస్తాలో గల హెచ్‌పి పెట్రోల్ బంక్ దగ్గర రోడ్డుపై నిర్మించిన ట్రాఫిక్ పోలీస్ చెక్‌పోస్టు, ఫ్రీ లెఫ్ట్‌కు అడ్డుగా ఉందని సోషల్ వర్క్ అసోసియేషన్ ఆఫ్ బీజెయంసీ అధ్యక్షులు నదీమ్, ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు అన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ దృష్టికి ఈ సమస్యను తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. ఈ విషయంపై స్పందించిన కమిషనర్ వెంటనే సమస్యను పరిష్కరించేందుకు ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కాంతి రెడ్డిని సమస్య ఉన్నటువంటి ప్రాంతాన్ని సందర్శించాలని సూచించారు. ఈ విషయమై సర్కిల్ ఇన్స్పెక్టర్‌కు సమస్యను వివరించామన్నారు. కొన్నేళ్ల క్రితం ట్రాఫిక్ తక్కువగా ఉండడంతో పాటు సిగ్నల్స్ లేని సమయంలో చెక్‌పోస్టును నిర్మించామన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ట్రాఫిక్ గణనీయంగా పెరిగినందున, చెక్ పోస్ట్‌ను వేరే చోటికి తరలించి, హెచ్‌పి పెట్రోల్ బంక్ దగ్గర ఫ్రీ లెఫ్ట్‌ను అడ్డుగా ఉన్న రహదారిని సమీక్షించి, క్లియర్ చేయమని అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. అత్యవసరంగా ట్రాఫిక్ పోలీసు వారు వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు.



# గ్రామాలభివృద్దే నా లక్ష్యం..



- భద్రాద్రి జిల్లాకు భారీగా ఎంపీ నిధులు ..
- సీసీ రోడ్లకు రూ.1,17,50,500 మంజూరు ...
- త్వరలో పనులకు శంకుస్థాపనలు..
- బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు వెల్లడి..

**ఖమ్మం /తల్లాడ ఫిబ్రవరి 16 (అక్షరంన్యూస్ ):** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మారుమూల గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా తన ఎంపీ నిధులను పెద్ద ఎత్తున ఖర్చు చేసినట్లు బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాజాగా భద్రాద్రి జిల్లా అభివృద్ధికి తన ఎంపీ నిధుల నుంచి రూ. 1,17,50,500 లను మంజూరు చేసినట్లు నామ వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మారుమూల గ్రామాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని,స్థానిక ప్రజా ప్రతినిధులు, బడుగు, బలహీన వర్గాలు, పేద ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని, ఈ నిధులను కేటాయించినట్లు చెప్పారు. జిల్లాలోని అశ్వారావుపేట, చంద్రుగొండ, దమ్మపేట, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ మండలాలకు చెందిన గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, కల్వర్టులు, అంగన్‌వాడీ కేంద్రాలు, స్కూళ్ల ప్రహరీగోడల నిర్మాణాలకు గాను ఈ నిధులు మంజూరు చేశామని తెలిపారు. అశ్వారావుపేట మండలం వినాయకపురం, దురదపాడు, గుమ్మడివల్లి, మల్లాయిగూడెం, చంద్రుగొండ మండలం మద్దుకూరు, పోకలగూడెం, తిప్పనపల్లి , రావికంపాడు, దమ్మపేట మండలం ఆర్లపెంట, పట్వారిగూడెం, అంకంపాలెం, చుంచుపల్లి మండలం విద్యానగర్, త్రీ ఇంక్లయిన్, పెనగడప, లక్ష్మీదేవిపల్లి మండలం సంజయ్ నగర్, శ్రీనగర్‌కాలనీ తదితర గ్రామాల్లో తన ఎంపీ నిధులతో పనులు చేపట్టనున్నట్లు నామ చెప్పారు. అతి త్వరలోనే ఈ పనులన్నింటికి శంకుస్థాపనలు చేసి, పనులు ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు భద్రాద్రి జిల్లాలోని గ్రామాలభివృద్ధికి తన ఎంపీ నిధులను పెద్ద ఎత్తున కేటాయించి, ఖర్చు చేయడం జరుగుతుందని నామ నాగేశ్వరరావు చెప్పారు.

# ఆర్ జి1ఏరియాలో వోల్వో డంప్ ట్రక్ డ్రైవింగ్ శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు అంధించిన జీఎం






**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 16/అక్షరం న్యూస్:** సామాజిక బాధ్యత స్వయం ఉపాధి కల్పన (సి.యస్.ఆర్) లో భాగంగా నిరుద్యోగ యువతకు ఓపెన్ కాస్ట్ లలో నడుచు భారీ యంత్రములు వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థుల కు టి.టి.సి నంద శుక్రవారం జీఎం హెచ్.అర్.డి బి.హెచ్.వెంకటేశ్వర్ రావు చేతుల మీధుగా అభ్యర్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.

ఈ సందర్భంగా జీఎం హెచ్.అర్.డి బి.హెచ్.వెంకటేశ్వర్ రావు మాట్లడుతూ సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సింగరేణి వ్యాప్తంగా ఉన్న సమీప గ్రామ నిరుద్యోగ యువతకు,సింగరేణి ఉద్యోగుల పిల్లలకు,మాజీ ఉద్యోగ పిల్లలకు ఏదైనా ఉద్యోగ/ ఉపాధి అవకాశం కల్పించాలనే ఆకాంక్షతతో సిఎస్ఆర్ ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టి వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించి, వారికే కాకుండా వారి కుంటుంబానికి కూడా పరోక్షంగా ఆర్థిక స్వావలంభన కల్పించటం గొప్ప విషయం అన్నారు.వోల్వో డంఫ్ ట్రక్ ఆఫరేటర్ శిక్షణ పొందిన వారు సింగరేణిలో కాని,ఇతర ప్రైవేటు కంపెనీలలో చక్కటి అవకాశాలు పొందుతారని అన్నారు.సింగరేణి సంస్థ ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ/ఉపాధి అవకాశ కల్పన కోసం సుమారు 80 లక్షల విలువ గల వోల్వో డంఫ్ ట్రక్ పైన ఉచితంగా డ్రైవింగ్ శిక్షణ తో పాటు బోజన,వసతి కలిపించి వారికి నాణ్యమైన శిక్షణ ఇవ్వటం జరిగిందని,అదే విధంగా వారి నైపుణ్యంకు సంబందించిన సర్టిఫికెట్స్ కూడా అందించటం జరిగిందని తెలిపారు.సింగరేణి సంస్థ ద్వారా ఇంత మంచి చక్కటి అవకాశం కల్పిస్తుంది కాబట్టి సింగరేణి కంపెని మీద కృతజ్నత భావం,సేవా భావం కలిగి ఉండాలని అన్నారు.సింగరేణి సంస్థ ద్వారా ఇంత మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ / ఉపాది అవకాశాలు కల్పిస్తుందని ప్రతి ఒక్కరూ సింగరేణి సంస్థకు దేశ వ్యాప్తంగా మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు.శిక్షణ పొందిన వారు కష్ట పడి పని చేసి ఉన్నత స్థానాలకు చేరాలని కోరారు. దేశంలో ఏ సంస్థ లో లేని విధంగా సింగరేణి లో నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాది అవకాశాలు కల్పిస్తుందని,సి ఎస్ ఆర్ ద్వారా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు.సింగరేణి ద్వారా మహిళకు పలు వృత్తి శిక్షణ తరగతులు నిర్వహిస్తుందని,ఎందరో మహిళలకు స్వయం ఉపాది కల్పిస్తుందని,ఆర్మీ,పోలీస్ కానిస్టేబుల్,ఎస్ ఐ అభ్యర్థులకు శిక్షణ తరగతులు నిర్వహించి ఎందరికో ఉద్యోగ అవకాశాలు కల్పించిన గొప్ప సంస్థ సింగరేణి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, సీఎంఓఏ ఐ అధ్యక్షులు మల్లేష్, డిజీఎం టి.టి.సి వెంకట రమణ, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు,వోల్వో రీజియన్ సేల్స్ మేనేజర్ సుమంత్ కుమార్,వోల్వో కంపెనీ ట్రైనింగ్ మేనేజర్ హరిబాబు,విటిసి డిప్యూటీ మేనేజర్ సుజిత్, వేణు గోపాల్ ఇతర అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# డిసిసిబి ఛైర్మన్‌గా దొండపాటి..



- నాయకుడి పనితీరుకు అభివృద్దే నిదర్శనం..
- గ్రామ అభివృద్ధిలో ఆ దంపతులు రాష్టానికే ఆదర్శం...

**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 16 (అక్షరంన్యూస్):** మూడు కోట్ల నిధులతో ఖమ్మంపాడు గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్తు వెలుగులు..మండల పరిధిలోని ఖమ్మంపాడు గ్రామంలో జరిగిన అభివృద్ధి నాయకుడు పని తీరుకు నిదర్శనంగా నిలిచింది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఖమ్మంపాడు గ్రామానికి అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో దొండపాటి వెంకటేశ్వరరావు రాష్ట్రంలోని పలువురి రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీల నిధుల నుండి ప్రత్యేకంగా దాదాపు మూడు కోట్లు నిధులను తీసుకొచ్చి ఆ గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి చేసినారు ఆయన చేసిన అభివృద్ధి ఆ గ్రామ రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ వెలుగులు మౌలిక సదుపాయాలలో కనపడతాయి. ఆయన చేసిన అభివృద్ధికి ఆ గ్రామ ప్రజలు ఆయన సతీమణి రుక్మిణమని గ్రామ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవటంతో పాటు ఆయనను ఖమ్మంపాడు సొసైటీ ఛైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవటమే నిదర్శనం. ఆ గ్రామంలో ఆ దంపతులు చేసిన అభివృద్ధి రాష్ట్రానికే ఆదర్శమని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఆ గ్రామంలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచి నీటిని ఏర్పాటు మరియు తడి చెత్త పొడి చెత్తను పంచాయతీ ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డుకు తరలింపు , మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా ప్రాథమిక పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అలాగే ఆ గ్రామంలో రైతు వేదికను మరియు ఆ గ్రామంలో కొత్తగా మంజూరైన ఆసరా పింఛన్లను పంపిణీ చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ తెలిపారు.రైతుబంధు రైతు బీమా ద్వారా రైతులందరూ లబ్ధి పొందుతున్నారు. హరితహారం లో భాగంగా ఆ గ్రామంలో వాడవాడలా మొక్కలు నాటి ఖమ్మంపాడు గ్రామాన్ని సుందర వందనంగా తీర్చిదిద్దామన్నారు. ప్రతి మొక్కకు కూడా ట్రీ గార్డ్ ఏర్పాటు చేసి వాటి సంరక్షణ బాధ్యతలను గ్రామపంచాయతీ తీసుకుంటుందన్నారు. పల్లె ప్రకృతి వనం నిర్మించి ఆహ్లాదకరమైన వాతావరణము గ్రామ ప్రజలకు కల్పించి ప్రతి మంగళ శుక్రవారం పారిశుధ్యంలో భాగంగా అధికారులతో కలిసి డ్రైడే ఫ్రైడే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. గ్రామంలో దహన సంస్కారాలకు ఇబ్బంది లేకుండా వైకుంఠధామ నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఖమ్మంపాడు సొసైటీకి ఏకగ్రీవంగా మూడుసార్లు ఎన్నికైన దొండపాటి వెంకటేశ్వరరావు డిసిసిబి వైస్ ఛైర్మన్ పదవిని అలంకరించారు. ఆయన ఏ పదవిలో ఉన్న ఆ పదవికి వన్నె తేవటంతో పాటు అధికారంలో ఉన్న లేకపోయినా గ్రామాభివృద్ధి ద్యేయంగా పనిచేస్తాడని ఆ గ్రామస్తులు ముక్తకంఠంతో పేర్కొన్నారు. ఆయన ఖమ్మంపాడు గ్రామాన్ని పార్టీలకు అతీతంగా ప్రతివాడను కూడా సిసి రోడ్లు ఏర్పరిచి ఎంతో ఆ గ్రామాన్ని తీర్చి దిద్దిన ఆ దంపతులు ఇప్పటికీ కూడా ఏమాత్రం తగ్గకుండా ఎంతటి కష్టమైనా కూడా ఆ పనిని సులువుగా చేసే సత్తా ఆ దంపతులకే సాధ్యం. ఆయన చేసిన కష్టాన్ని గుర్తించి ఆయన నిజాయితీకి ఇదే నిదర్శనం నిబద్ధత కల వ్యక్తి కాబట్టి ఈ రోజున డిసిసిబి ఛైర్మన్ కావడం మధిర మండల ప్రజలు హర్షం వెలుబుచ్చారు. ఆ గ్రామములో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఆ దంపతులిద్దరూ తెలియజేశారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు వారికి పనికి తగ్గ వేతనం చెల్లించాలి

? సింగరేణి సంస్థలో నూతన బొగ్గు బావులు ఏర్పాటు చేయాలి ఏరియా వైస్ ప్రెసిడెంట్: ఎం.డి రజాక్




**భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ ఫిబ్రవరి.16/ అక్షరం న్యూస్:** భారత్ బంద్ కార్యక్రమంలో భాగంగా సింగరేణి సంస్థలో ఆల్ ఇండియా ఐఎన్టియుసి ప్రెసిడెంట్ డా జి. సంజీవరెడ్డి, ఆదేశానుసారం రాష్ట్ర సెక్రెటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్, సూచన మేరకు జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలోని గనులు, మైన్స్, ఓపెన్ కాస్ట్, సత్తుపల్లి లోని జేవిఆర్ ఓపెన్ కాస్ట్ మరియు కిష్టారం ఓపెన్ కాస్ట్ మరియు డిపార్ట్మెంట్లలలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ మరియు అన్ని హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ కు పలు డిమాండ్లతో కూడిన మెమొరాండం ఇవ్వడం జరిగింది, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలని, సింగరేణి సంస్థలో నూతన బొగ్గు బావులు ఏర్పాటు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులకు వారికి పనికి తగ్గ వేతనం చెల్లించాలని, అంతేకాకుండా అసంఘ టిత కార్మికుల సమస్యల కోసం, వ్యవసాయ రైతుల కోసం, విద్యార్థి యువత కోసం సంబంధించి నటువంటి సమస్య లను పొందు పరచడమైనది, కొత్తగూడెం ఏరియాలోని జిఎం ఆఫీస్, గనులు, మైన్స్, ఓపెన్ కాస్ట్, సత్తుపల్లి లోని జేవిఆర్ ఓపెన్ కాస్ట్ మరియు కిష్టారం ఓపెన్ కాస్ట్ మరియు డిపార్ట్మెంట్లల లోని నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, డిఎల్ఆర్ కార్మికులు, నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయుసి నాయకులు కాలం నాగభూషణం, గోపు కుమార్ స్వామి, నాగరాజు. చిలక రాజయ్య,ఈ. మోహన్ రెడ్డి, ఎం.డి సత్తార్ పాష, బాలాజీ, శనిగరపు కుమార్, కె నటరాజ్,రిషి కుమార్, విప్లవ రెడ్డి, భీముడు, ప్రసాద్, సకినాల సమ్మయ్య, వెజ్జాల శ్రీనివాస్, సముద్రాల శ్రీనివాస్, గోపాల్. కొమరయ్య, కుమార్ స్వామి, చిట్టిబాబు, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ సీటు కేటాయించాలని దీపాదాస్ మున్షిని కలిసిన గజ్జెల కాంతం



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 16 అక్షరం న్యూస్:** పెద్దపల్లి ఎంపీ సీటును సోనియాగాంధీ రాహుల్ ప్రియాంక సీఎం.రేవంత్ లకు గిఫ్ట్ ఇవ్వనున్నట్టు తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం చెప్పారు తెలంగాణలోని మూడు రిజర్వుడ్ పార్లమెంటు నియోజకవర్గాలలో రెండు సీట్లు మాదిగలకు ఇవ్వాలని ఆయన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షికి విజ్ఞప్తి చేశారు పెద్దపల్లి పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో 68 శాతం మాదిగలు ఉన్నట్టు కాంతం వివరించారు దీపాదాస్ సానుకూలంగా స్పందించినట్టు గజ్జెల కాంతం ఒక ప్రకటనలో తెలిపారు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ప్రజాసంఘాల జేఏసి పోషించిన పాత్ర సకలజనులను సంఘటితం చేసి పోరాడిన తీరు తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జికి కాంతం వివరించారు తనకు పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ సారి తనకు పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ కేటాయిస్తే ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజారిటీతో గెలుపొందగలనని గజ్జెల ధీమా వ్యక్తం చేసారు దీపాదాస్ మున్షీకి కాంతం తన వినతి పత్రం అందజేశారు

## ఉద్యమ నేత రాములుగౌడ్ కన్నుమూత



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 16:** సామాజిక వేత్త, బీసీ ఉద్యమ కారుడు, గౌడ కులస్తుల సంక్షేమానికి అవిశ్రాంతిగా పాటుపడిన మండలంలోని ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన వంగ రాములుగౌడ్(60) గుండె పోటుతో హైదరాబాద్ ఆదిత్య ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మరణించాడు. హైదరాబాద్ లో ని తన నివాసంలో ఉదయం చాతిలో నొప్పి వస్తుందని చెప్పడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైదులు పరిక్షించి గుండె పోటుతో మరణించినట్లు నిర్ధారించారు. రాములుగౌడ్ కు భార్య అనురాధ కుమార్తె మానస ఉన్నారు. ఖి లాశాపురం గ్రామాభివృద్ధికి పరితపించే రాములుగౌడ్ మృతిపట్ల గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని దశాబ్దాలుగా డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల బీసీ సంఘం నాయకులతో కలిసి బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ను కలిసి జిల్లాకు వెంటనే పాపన్నపేరు నామ కరణం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## వైరా నియోజకవర్గ సమస్యలపై గాళమెత్తిన.. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 16 (అక్షరంన్యూస్):** సీతారామ ప్రాజెక్ట్ ద్వారా నియోజకవర్గంలోని అన్ని చెరువుల్లోకి నీటిని నింపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు

-రిజర్వాయర్ సాగు నీటితో పాటుగా తాగునీటికి కూడా వినియోగిస్తున్నారు. రిజర్వాయర్లు 18 అడుగులు మేర నీరు ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అంతేకాకుండా కుడి ఎడమ కాలువలకు అవసరమైన గైడ్వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ప్రభుత్వం వైరా ప్రాంత రైతులను ఆదుకోవాలని విన్నవించారు.

కొణిజర్ల ఏన్కూరు మండలాల నుండి సాగర్ మేజర్ కాలువ ప్రవహిస్తుంది కానీ ఈ మండలాలకు సాగునీరు అందులో లేదు

లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఈ రెండు మండలాలకు సాగునీటిని అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

నియోజకవర్గంలో అత్యధికంగా గిరిజన గ్రామాలు ఉన్నాయి గిరిజన గ్రామాలకు ప్రధానంగా ఐటిడిఎ ద్వారా పోడు భూములకు పట్టాలు ఇచ్చిన రైతుల పంట పొలాల్లో బోర్లు వేసిబోర్లు , విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని -ఐటీడీ ద్వారా

రుణాలు మంజూరు చేయాలని విన్నవించారు.

-జూలూరుపాడు మండలంలో 18 ఏళ్ల క్రితం 30 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టారు కానీ సిబ్బందిని కూడా నియమించారు. ఎటువంటి వైద్య సేవలు అందడం లేదు గిరిజన ప్రజలను దృష్టిలో ఉంచుకొని వైద్య సేవలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

-సింగరేణి పుట్టినిల్లుగా ఉన్న కారేపల్లి

మండలంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టి, షాప్ నిధులు ద్వారా మండలాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని కోరారు

-వైరా నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడితే అటు అన్ని గిరిజన గ్రామాలకు వైద్య సేవలు అందుతాయని అంతేకాకుండా -నియోజకవర్గ కేంద్రంలో వ్యవసాయ, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాల తో పాటుగా, ఇంటర్నేషనల్ పాఠశాల, స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని నిర్మించాలని సభ దృష్టికి తీసుకొని వచ్చారు.. ఎమ్మెల్యే రాందాస్ నాయక్

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సభలో మాట్లాడిన ప్రతి అంశాన్ని పరిష్కరించే దిశగా కృషి చేస్తామని మంత్రులు సమాధానమిచ్చారు.

## ఎస్సెనుషియా సెలూన్ ను ప్రారంభించిన చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 16/ అక్షరం న్యూస్ :** ప్రజలకు సరికొత్త అనుభూతిని అందించే విలాసవంతమైన ఎస్సెనుషియా సెలూన్ లాంజ్‌ను చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి అత్తాపూర్‌లో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందాల ప్రపంచంలో ఇది మరో మెట్టు అని, వ్యక్తిగత సౌందర్యం, కేశ సంరక్షణ కోసం అంతర్జాతీయ సంస్థలతో పోటీ పడే విధంగా, ఆధునిక పద్దతుల్లో సేవలు అందించేందుకు అత్తాపూర్‌లో ఏర్పాటు చేయడాన్ని ఎంపీ రంజిత్ రెడ్డి స్వాగతిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎస్సెనుషియా సెలూన్ లాంజ్ నిర్వహకులు స్వాతిరెడ్డిని ఆయన అభినందించారు. స్త్రీలతో పాటు పురుషులకు కూడా హెయిర్ కటింగ్, స్టైలింగ్, కలరింగ్, ఫేషియల్, చేతులను, పాదాలను అందంగా తీర్చిదిద్దే పద్దతి, స్కిన్ కేర్.. ఇలాంటి ఎన్నో సర్వీసులుతో కూడిన ఎస్సెనుషియా సెలూన్ లాంజ్ ఈ తరం యువతకు చక్కని వేదిక అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ అవకాశాన్ని నగరవాసులు సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెలివిజన్ ప్రొడ్యూసర్ కౌన్సిల్ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ షరీఫ్, దూరదర్శన్ మాజీ డైరెక్టర్ విజయ భగవాన్, ప్రముఖ న్యాయవాది సురేష్ కుమార్, సోహెల్, తదితరులు పాల్గొన్నారు.

## 37వ హజ్రత్ సయ్యద్ ఆబేద్ హుస్సేన్ చిస్తి ఉర్సు ఉత్సవాలు..



**మెదక్ , బ్యూరో, హత్నూర, ఫిబ్రవరి,16 ( అక్షరం న్యూస్):** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని కాసాల దౌల్తాబాద్ శివారులో గల దౌల్తాబాద్ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఈనెల 17వ తేదీ న హజ్రత్ సయ్యద్ ఆబేద్ హుస్సేన్ చిస్తి ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు కార్య నిర్వాహకులు తెలిపారు. 17 వ తేదీన సందల్ ముబారక్ (గంధం) ,18 చిరగా (దీపారాధన ) సమ కార్యక్రమం ,19న కత్మ ఖురాన్ జియరత్ ఫాతిహా , వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహుకులు తెలిపారు. కర్ణాటక, హైదరాబాద్ తదితర రాష్ట్రాల , జిల్లాల నుండి వివిధ గ్రామాల నుండి భక్తులు ప్రజలు అధిక సంఖ్యలోపాల్గొంటారని వారు పేర్కొన్నారు. ఇక్కడ అన్నదాన కార్యక్రమం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని భక్తులకు ప్రజలకు సౌకర్యార్థం ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉర్సు ఉత్సవాలకు భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు తెలిపారు.

## దౌల్తాబాద్ అంబేద్కర్ చౌరస్తా లో ఆటో డ్రైవర్ల ఆందోళన...



**మెదక్ బ్యూరో , హత్నూర , ఫిబ్రవరి,16( అక్షరం న్యూస్):** సంగారెడ్డి జిల్లా మండలంలోని దౌల్తాబాద్ అంబేద్కర్ చౌరస్తా లో 16న ఒక్కరోజు దేశవ్యాప్తంగా సమ్మెలో భాగంగా బంద్ లో దౌల్తాబాద్ చౌరస్తా వద్ద ఆటో డ్రైవర్లు ఆందోళన చేపట్టారు ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ సిఐటియు. ఆధ్వర్యంలో వివిధ సంఘాలు ఇచ్చిన బందు పిలుపు మేరకు ఆటో యూనియన్ డ్రైవర్లు బంద్ పాటిస్తూ ఆటో డ్రైవర్స్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లను వెంటనే ఆదుకోవాలని ఆటో డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు మండల నాయకులు కోనం పెట శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆటో యూనియన్ కార్మికులు సంతోష్ శంకర్ గఫూర్ సుగుణ కంపెనీ షబీర్ సాయిలు గోపాల్ లోటాస్ చాక్లెట్ వైస్ ప్రెసిడెంట్ బాలరాజ్ జనరల్ సెక్రెటరీ వీరేశం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లోటాస్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐగా పదవి బాధ్యతలు చేపట్టిన అశోక్ రెడ్డి




**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 16(అక్షరం న్యూస్):** పొత్కపల్లి పోలీస్ స్టేషన్ శుక్రవారం ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన అశోక్ రెడ్డి అనంతరం మీడియాతో మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజి పడే ప్రసక్తే ఉండదని ఫిర్యాదు దారులు నేరుగా స్టేషన్కు వచ్చి తమ సమస్యలను చెప్పుకోవాలని అదే విధంగా ప్రజలు రాజకీయ నాయకులు సమస్యలు ఉంటే నేరుగా వచ్చి ఫిర్యాదు చేయాలని ఫ్రెండ్లీ పోలీస్ అమలు చేయడంలో తో పాటు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని అన్నారు అదేవిధంగా తప్పకుండా నా విధి నిర్వహణలో పై అధికారుల ఆదేశాలతో చట్ట పరిధిలో పనిచేస్తామని అన్నారు

## అసెంబ్లీలో కులగణన తీర్మానం ఆమోదం పట్ల హర్షం వ్యక్తం...

**- బీసీ కుల సంఘాల కన్వీనర్ కొలిపాక వెంకన్న...**



**మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి 16/అక్షరం న్యూస్:** 2023 సాధారణ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం నాడు అసెంబ్లీలో కుల గణనపై తీర్మానం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి బీసీ కుల సంఘాల తరఫున మా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని బీసీ కుల సంఘాల కన్వీనర్ కొలిపాక వెంకన్న అన్నారు.ఈ సందర్భంగా కేసముద్రం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చూసి ఆయన మాట్లాడారు..స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినప్పటికీ బీసీలను ఓట్లగానే చూసిన పార్టీలు బీసీల ఎదుగుదలను పట్టించుకోని పార్టీలు నేడు బీసీ సంఘాల ఉద్యమాలతో నేడు పార్టీల విధానాలను మార్చుకోవాల్సిన సందర్భం వచ్చిందన్నారు.దానిలో భాగంగానే కాంగ్రెస్ పార్టీ నేడు తెలంగాణ అసెంబ్లీలో కుల గణన పై తీర్మానం చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు.బీసీలు ఆర్థిక,సామాజిక,విద్య,రాజకీయ,ఉపాధి,సంస్కృతి, సాంకేతిక మొదలైన అన్ని రంగాల్లో బీసీల అభివృద్ధికి ఈ తీర్మానం ఎంతో మేలు చేస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి,తీర్మానం ప్రవేశపెట్టిన బీసీ కులాల ముద్దుబిడ్డ పొన్నం ప్రభాకర్ కి మద్దతు తెలిపిన వివిధ పార్టీలకు మా కుల సంఘాల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాని తెలిపారు..

**- కులగనను చట్టబద్ధం చేయాలి...**

అసెంబ్లీలో కులగలనా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం దీనితో సరిపెట్టకుండా,తమ చిత్తశుద్ధిని ప్రదర్శిస్తూ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం చట్టబద్ధత కల్పించి,భారత దేశంలోనే మన రాష్ట్రాన్ని ముందు ఉంచాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి మండల అధ్యక్షుడు సామల నరసయ్య,కంచ వెంకన్న,జూకంటి కుమారస్వామి,పోకల శ్రీనివాస్,రామడుగు వెంకటాచారి,రామ్ చందర్,లింగాల సుధాకర్,మోడం వెంకటేశ్వర్లు,చాగంటి కిషన్,మెతుకు రాము, పరంకుశం,రాపోలు సమ్మయ్య,జానపాటి దుర్గన్న పాల్గొన్నారు.

# కబ్జాకు గురైన కాలువ భూమిని గుర్తించకముందే వెంచర్ నిర్మాణ పనుల ప్రారంభం

**- మీ తలనొప్పి నాకెందుకు ఎమన్నుంటే కోర్టులో కేసు వేసుకోండన్న తహశీల్దార్ శ్యామ్**

**బెజ్జంకి/సిద్దిపేట,ఫిబ్రవరి16(అక్షరం న్యూస్):** మండల పరిధిలోని తోటపల్లి గ్రామ శివారులో చేపట్టిన అక్రమ వెంచర్ నిర్మాణంలో ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామ చెరువు నుండి దిగువన ఉన్న పంట పొలాల సాగుకు నీరును అందించే కాలువను కబ్జా చేసి వెంచర్ పనులను చేపట్టారని మండల అధికారులకు అక్రమంగా కాలువ భూమిని కబ్జా చేశారని రైతులంతా కలిసి పలుమార్లు విన్నవిచుకున్నా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇటీవల కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాని కార్యక్రమంలో కబ్జా భూమిని గుర్తించి తిరిగి పునరుద్ధరించాలని రైతులు వినతి పత్రం అందజేయగా కొద్ది రోజుల తర్వాత స్థానిక ఎమ్మార్వో ఎర్రోళ్ల శ్యామ్ వెంచర్ ను సందర్శించి త్వరలోనే సర్వేయర్ తో కాలువ భూమి గుర్తించి తిరిగి పునరుద్ధరిచి రైతులకు అప్పజెప్తామని తెలిపారని,కాని దానికి విరుద్ధంగా శుక్రవారం సదరు రియల్టర్ తనకు అధికారుల అనుమతులు ఇచ్చారని పురాతన కాలువ పునరుద్ధరించకుండా తన ఇష్టారాజ్యంగ ఎలాంటి కొలతలు లేకుండా కాలువను తీస్తుండడంతో కాలువ భూమిని గుర్తించకముందే ఎలా కాలువ తీస్తారని ప్రశ్నించిన రైతులతో సదరు గొడవకు దిగాడని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మీ తలనొప్పి నాకెందుకు ఏదైనా ఉంటే కోర్టులో కేసు వేసుకోండి: రైతులకు ఎమ్మార్వో సూచన**



కాలువ భూమిని గుర్తించకముందు కాలువ తీస్తున్నారని గ్రామ రైతులు చరవాణిలో స్థానిక ఎమ్మార్వో ఎర్రోళ్ల శ్యామ్ కు తెలియజేయగా తాను ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని "అయినా మీ తలనొప్పి నా కెందుకు ఏదైనా ఉంటే కోర్టులో కేసు వేసుకొండి" అని ఘాటుగా వాఖ్యానిచడని రైతులు వాపోతున్నారు,తమకు న్యాయం చేయాల్సిన అధికారులే ఇలా దురుసుగా మాట్లాడటమేటని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అఖిలపక్షం ఆధ్వర్యంలో రాస్తారోకో..




**-రైతు చట్టాలు వెంటనే అమలు చేయాలి.**
**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ డిమాండ్.**

**హుస్నాబాద్ /సిద్దిపేట ఫిబ్రవరి 16(అక్షరం న్యూస్ ):** దేశ వ్యాప్తంగా శుక్రవారం నాడు ఇచ్చిన బందు పిలుపు మేరకు శుక్రవారం నాడు హుస్నాబాద్ పట్టణంలో సిపిఐ,బిఎస్పీ, రైతు ఐక్య వేదిక మద్దతుతో అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో , నిర్వహించారు.ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టుపార్టీ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు,మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ కేంద్రంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన నాటి నుండి దేశంలో రైతులు పండించే 22 రకాల పంటల ధాన్యంకు మద్దతు ధర పార్లమెంట్ లో చట్టబద్ధత చేయాలని,వ్యవసాయ శాస్త్రవేత్త, భారతరత్న డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సూచనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలంటు 2020-21 దేశవ్యాప్తంగా రైతుల ఉద్యమంలో అసువులు బాసిన 700 మంది రైతులకు ఒక్కొక్క కుటుంబానికి 25 లక్షలు ఇవ్వాలని రైతులకు వ్యవసాయ కార్మికులకు పెన్షన్ ఇచ్చి,రెండు పంటలు పండే వ్యవసాయ భూములను ఎట్టి పరిస్థితుల్లోనూ పారిశ్రామిక రంగానికి కేటాయించవద్దని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునేందుకు దేశ ప్రజలు ముందుకు రావాలని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఎన్నికల్లో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు నేటి యువత ముందుండి నడవాలని గడిపె మల్లేశ్ కోరారు.రైతు సంఘం ఐక్య వేదిక నాయకులు పచ్చిమట్ల రవిందర్ మాట్లాడుతూ కార్మికులకు కార్మిక చట్ట ప్రకారం 26 వేల జీతం,ఈఎస్ఐ సౌకర్యం కల్పించడం,పర్మినెంట్ చేయడం,ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఆదివారం సెలవు ఇవ్వడం,ప్రసూతి సెలవులు,ప్రమాదంలో చనిపోతే 25 లక్షలు,ప్రమాదంలో చనిపోతే అర్హులైన వారికి ఉద్యోగాలు ఇచ్చి న్యాయం చేయాలని పచ్చిమట్ల రవిందర్ ప్రభుత్వానికి సూచించారు. బిఎస్పీ జిల్లా నాయకులు ఎలగందుల శంకర్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు వెంటనే పర్మినెంట్ చేయాలని కోరారు.రైతుల ఉద్యమం సమయంలో కేసులు పెట్టిన ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు మాజీ మార్కెట్ డైరెక్టర్ గొర్ల వెంకన్న,పాలకేంద్రం డైరెక్టర్ కాశవేణి మల్లేశం, రాగుల కనకయ్య,గొర్ల వెంకటయ్య, గొర్ల ఐలయ్య,సుంకరి మల్లయ్య,సుంకర రాజయ్య,బిఎస్పి నాయకులు వెల్పుల రాజు,రుద్రవరం శరత్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కొయ్యడ కొమురయ్య,ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజు కుమార్,భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, రైతు సంఘం మండల ఉపాధ్యక్షురాలు జంగ విజయ,రైతు సంఘం హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు కాల్వల ఎల్లయ్య,సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి,పొదిల కుమారస్వామి, మౌటం బాలయ్య,ఇజ్జగిరి కిష్టయ్య,బింగి సమ్మయ్య, కవ్వ దేవేందర్ రెడ్డి,ఎర్రవెల్లి తిరుపతి,తొందురి రేవతి, రాయికుంట మంజుల, దొంతరవేని రజిత తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుల గణ ఆమోదం పట్ల హుస్నాబాద్‌లో సంబరాలు..

**-కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ నెరవేర్చింది.!**
**-పొన్నం ప్రభాకర్ కు శుభాకాంక్షలు..!**

**హుస్నాబాద్ /సిద్దిపేట ఫిబ్రవరి 16(అక్షరం న్యూస్ ):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పొన్నం ప్రభాకర్ ఎన్నికల హామీలో భాగంగా సమగ్ర కుల గణన కార్యక్రమం చేపడతామని హామీ ఇచ్చారు. ఆ హామీ లో భాగంగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి శాసనసభ సమావేశ కార్యక్రమంలోని స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం రోజున కుల జన గణన బిల్లు నేడు అసెంబ్లీ లో ప్రవేశపెట్టారు. ఆ బిల్లు అన్ని రాజకీయ పార్టీలతో పాటు ఆమోదం తెలిపింది. నేటి రోజు ఒక్క చరిత్రా అని ఈ బిల్లు ప్రవేశ పెట్టే అవకాశం మన ప్రాంత ఎమ్మెల్యే రాష్ట్ర బీసీ మంత్రి గా పొన్నం ప్రభాకర్ కి ప్రభుత్వం కల్పించడం పై స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ కూడలి లో టపాసులు కాల్చి స్వీట్ లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కు శ్రీనివాస్,కౌన్సిలర్ లు వల్లపు రాజు,పున్న లావణ్య సది,నాయకులు వద్దేపల్లి వెంకటరమణ,పూదరి శ్రీనివాస్, పెరమండ్ల నర్సాగౌడ్,పచ్చిమట్ల శ్రీనివాస్,పున్న సారయ్య, దొంతరబోయన శ్రీనివాస్,శ్రీకాంత్,హరీష్,సర్వర్,శ్రీనివాస్, సాయి,విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



# మతోన్మాద భూతంను తరిమేద్దాం...

**- పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు పిల్లి కుమారస్వామి....**

**మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి 16/అక్షరం న్యూస్:** మతోన్మాద భూతాన్ని తరిమేద్దామని పాస్టర్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు పిల్లి కుమారస్వామి అన్నారు.శుక్రవారం నాడు కేసముద్రం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్లో గల అగాపే ఫుల్ గాస్పెల్ చర్చ్ లో కేసముద్రం మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు అప్పాల పేతురు అధ్యక్షతన క్రైస్తవ నాయకుల సమావేశం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మహబూబాబాద్ జిల్లా పాస్టర్స్ అండ్ లే లీడర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు బిషప్ పిల్లి కుమారస్వామి మాట్లాడుతూ...13- 2-2024 రోజున రాత్రి రంగారెడ్డి జిల్లాలోని శంకర్ పల్లి లో గల మెథడిస్ట్ చర్చిలో దాదాపు 200 మంది మతోన్మాద గుండాలు చర్చి తలుపులు బద్దలు కొట్టి అక్రమంగా ప్రవేశించి జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ అక్కడ ప్రార్థన చేస్తున్నమహిళలు,చిన్నపిల్లలు, వికలాంగులు,వృద్ధులపై ఇనుప రాడ్ లతోను,కర్రలతోను విచక్షణా రహితంగా దాడి చేయడం వల్ల 16 మందికి గాయాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.వారికి తీవ్ర రక్తస్రావం కావడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్ళారని తెలిపారు.వారి పరిస్థితి చాలా ఆందోళన కరంగా ఉందని మేనూర్ లో సేవ చేస్తున్న పాస్టర్ కమలాకర్ చెందిన కారు అద్దాలను ధ్వంసం చేశారన్నారు.

ఇలాంటి సంఘటనలు ప్రజాస్వామ్యంలో జరుగటం చాలా బాధ కలిగిస్తుందని తెలిపారు.మైనారిటీల పై ఉద్దేశపూర్వకంగా దాడులు చేస్తున్న మతోన్మాద గుండాలను వెంటనే అరెస్టు చేసి మతోన్మాదుల



భారి నుండి మైనారిటీలకు రక్షణ కల్పించి భరోసా ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉన్నదని మతోన్మాదులను చట్టపరంగా అత్యంత కఠినంగా శిక్షించి,మరొకసారి ఇలాంటి చర్యలు జరుగకుండా జరుగకుండా చూడాలని,బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.ఈ సందర్భంగా కేసముద్రం మండల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు అప్పాల పేతురు మాట్లాడుతూ..ఇది ప్రజాస్వామ్య రాజ్యం ఎవరి ఇష్టానుసారమైన మతాన్ని వారు ప్రకటించుకొని అవలంబించుకునే హక్కు ప్రతి ఒక్కరికి ఉందన్నారు.దేశంలోని అన్ని మతాల ప్రజలు అన్నదమ్ములా కలిసిమెలిసి బ్రతకాలని ఈ సందర్భంగా వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండలంలో దేవుని సేవ చేస్తున్న దైవజనులు పిల్లి సారంగపాణి,వల్లాల కాశీం నాద్,కొండబోయిన రూబెన్ పాల్,కాలేపాక మహేందర్,ఎలుక ప్రభు జీవన్,భానోత్ విక్టర్ పాల్,జకర్యా,మోషే,కే.ఎం.సి.వై.ఎఫ్.అధ్యక్షులు గాడిపెల్లి వెంకట్ కన్నా,గంగారపు శ్రీనివాస్,ఇస్లావత్ రాజు,మంద ప్రవీణ్,విక్టర్ పాల్,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.